
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 23, డిసెంబర్ 2024 16 పేజీలు





## పల్లెలు ఈ దేశానికి పట్టుకొమ్మలు

-జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

16లో...




# నిలిచిన.. విద్యా బోధన

**వెనకబడుతున్న పదవ తరగతి విద్యార్థుల సిలబస్**

**నష్టపోతున్న విద్యార్థులు**
**12 రోజులుగా కొనసాగుతున్న సమ్మె**
**ప్రభుత్వం స్పందించాలంటున్న ఉద్యోగులు**

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**
సిలబస్ పూర్తి చేసే సమయంలో శిక్షణ ఉద్యోగులు తోపాటు కస్తూర్బిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులు కూడా సమ్మెకు దిగడంతో విద్యాబోధన నిలిచిపోయింది. ఈనెల 10 నుండి ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి తెలిసిందే. రోజు ఆయా మండలాల నుంచి ఉద్యోగులు ఉపాధ్యాయులు జిల్లా కేంద్రాలకు చేరుకుని సమ్మెలో పాల్గొంటున్నా రు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉద్యోగులు ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతుంది. ఆదివారానికి 12వ రోజుకు చేరింది. పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. మార్చి 21 నుండి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెలాఖరు నాటికి పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలి. 12 రోజులుగా ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో కేజీబీవీలో విద్యాబోధన నిలిచిపోయింది.

సిలబస్ వెనక పడడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. కొన్ని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ కూడా ఉంది. మార్చి 5 నుంచి ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నాయి. సమ్మెకు దిగడంతో కేజీబీవీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు కూడా సిలబస్ లో వెనుకబడి నష్టపోనున్నారు. పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు కూడా కేజీబీవీ లలో నిలిచిపోయాయి. ప్రభుత్వము వారి సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె మరిన్ని రోజులు కొనసాగితే విద్యార్థులు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉంది. కేజీబీవీలో చదివే విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలల్లోపనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అదే పనిలో

2 లో..

## కేంద్ర హోం శాఖ మంత్రి పదవి డా.బీ.ఆర్.అంబేద్కర్ భిక్షే

**- అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించడం బాధాకరం**
**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదివారం తన పర్యటనలో భాగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడారు.



16 లో..

## నల్గొండ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



8లో...

## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పదమూడవ రోజు నిరవధిక సమ్మె



8లో...

# నగరంలో బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనస్మరణ, వరుస దొంగతనాలతో భయాందోళన లు,, భారీ బంగారు ఆభరణాలు వెండి చోరీలు,, బహుళ అంతస్తులో దుండగులురెక్కి,, పోలీసులు అదుపులో దొంగలు ?

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలో వరుస దొంగతనాలు చోటు చేసుకున్నాయి ప్రజలు ప్రాణాల చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు భయం గుప్పెట్లో నగర ప్రజలు విలవిల్లాడి పోతున్నారు గతంలో ఎన్నడు లేని విధంగా ఒకేరోజు మూడు ప్రాంతాలు జరిగిన దొంగతనాలు పోలీసులకు కంటి మీద కొడుకు లేకుండా ఉంది, భారీ ఎత్తున వెండి బంగారం దొంగలు బారిన పడి దోచుకెళ్లడంతో బహుళ అంతస్తులో నివసిస్తున్న వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు నగరంలో వేరు వేరు ప్రాంతాల్లో దొంగలు నిర్వహించిన రెక్కీ వల్ల కలకల సృష్టించింది రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీవో కార్యాలయ సమీపంలో ఓ దుండగుడు చోరీకి పాల్పడిన ఘటనలో ఇంటి తాళాలు పగలగొట్టి విధ్వంసం సృష్టించారు ఈ భవనంలోని నాలుగు వ అంతస్తులు నివసిస్తున్న సింగరేణి ఉద్యోగి పగలగొట్టిన ఇంటి తాళాలు సీసీ కెమెరాలు పరిశీలించగా చోరీ జరిగినట్లు పోలీసులు గుర్తించారు ఈ సంఘటనలో బీరువాలో భద్ర పరిచిన 580 గ్రాములు వెండి 398 గ్రాములు బంగారం ఆభరణాలు కొంత నగదు చోరీకి గురైంది వీటి విలువ సుమారు 12:30 లక్షలు అంచనా ఉంటుందని తెలుస్తోంది అదే భవనంలో మొదటి అంతస్తులో నివసిస్తున్న మరో ఇంట్లో సైతం రెక్కీ నిర్వహించి నప్పటికి సీసీ కెమెరాల్లో సైతం దొంగలు గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు ప్రాం తంలో జరిగిన దొంగతనాల్లో పాత నేరస్తులుగా భావిస్తున్న ఇప్పటికీ క్లోసు టీం బృందాలు వేలిముద్రలు సేకరించారు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తఫా నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు ఓ పాఠశాల సమీపంలో నివసిస్తున్న ఆర్టీ సీ ఆర్టీసీ డిపోలో కంట్రోల్ గా పనిచేస్తున్న శ్రీనివాసరావు గురుకుల విద్యాలయంలో టీచర్ భార్య ఎవరు ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు వీరి ఇంట్లో కూడా 60 గ్రాములు బంగారం దొంగల బారిన పడినట్లు పోలీసులు గుర్తించారు ఆయా ప్రాంతంలో జరిగిన సంఘటన స్థలాన్ని శిక్షణ ఐపిఎస్ రిత్విక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ బాలకృష్ణ వీ ఉదయకుమార్ పరిశీలించారు మొత్తం మీద ఇంత పెద్ద మొత్తంలో దొంగలు హల్ చల్చేసి చోరీలకు పాల్పడడంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆందోళనలో ఉన్నారు ఇదిలా ఉండగా చోరీలకు పాల్పడిన దొంగలు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది ఈ విషయమై ఓటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా అలాంటిదేమీ లేదని విచారణలో ఉందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు

## రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మా జీ కార్పొరేటర్ వడ్డెబోయిన జన్మదిన వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మా జీ 25వ డివిజన్ కార్పొరేటర్ వడ్లబోయిన నరసింహారావు 60 వ జన్మదినం సందర్భంగా డివిజన్ ప్రజల సమక్షంలో ఆదివారం కేక్ కట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోచదువుతున్నటువంటి 163మందివిద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడులు మరియు కంబాక్స్ అందజేయడం జరిగింది . అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులు , రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ...నా పుట్టిన రోజు న ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది , ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి డివిజన్ కమిటీ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు అని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు, దాసరి పూర్ణ , నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్, వడ్డే బోయిన శంకర్, రాకుండే కృష్ణ , కాజా ,కందికొండ శీను , రామిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, గంగిశెట్టి శీను , లక్ష్మణ్, ఎలగందుల శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి , వెంకన్న నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి నాగభూషణం , నరేష్ ,బొడ్డు మధు , మూర్తి గుజ్జర్ రవి , ముదులాగర్ శ్రీనివాస్ , గోజే శ్రీనివాస్ పాల్గొన్నారు



## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే గంగులతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన బావ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు సిద్ధార్థకావ్యలను ఆశీర్వదించారు.ప్రముఖ విద్యావేత్తబీ.పీ.పడాల మంజువాణీల ఏకైక కుమారుడు సిద్ధార్థ పెళ్లి బండారి చంద్రమోహన్కవితల ఏకైక పుత్రిక కావ్యతో ఈనెల 14వతేదీన కొంపెల్లి ఆస్పిసియస్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.వారి వివాహ విందు శనివారం రాత్రి రాజేంద్రనగర్ ప్రెస్టేజ్ నిర్వాణ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన బావ,ఎమ్మెల్యే కమలాకర్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, ఊసా రఘు తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు సిద్ధార్థకావ్యలకు ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ ఆకస్మిక తనిఖీలు,,

## తల్లిదండ్రులు పిల్లల నడవడికపై నిఘా

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

జిల్లాపోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆదివారం ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల్లో టాస్ఫోర్స్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ముమ్మర స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రధానంగా గంజాయి సేవించి అడ్డాలు చేసుకుంటున్నా ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు టాస్క్ ఫోర్స్ ఏసిపి తోమాలరవి ఆధ్వర్యంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలకు ఉపక్రమించారు గంజాయి కి బానిస యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దనీ అవగాహన కల్పించారు గంజాయి సేవించే వారిపై కూడా కేసు లునమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను చెడు అలవాట్లు గమనిస్తూ చూడాలని వివరించారు నగరంలోని రోటరీ నగర్ లకారం ట్యాంక్ బండ్ ఎస్బిఐటి మమత హాస్పిటల్ శాంతినగర్ చర్చి కాంపౌండ్ జహీరాపుర పార్కు ప్రకాష్ నగర్ ఎన్టీఆర్ సర్కిల్ కొత్త బస్టాండ్ సెంటర్ సరిత క్లినిక్ శారద నగర్ రైల్వే వంతెన గొల్లగూడెం పరిసర ప్రాంతాలు కళాశాల పరిసరాలు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు ఈ తనిఖీల బృందంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు తిరుపతి రామకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వెంకటకృష్ణ సిబ్బంది కూడా పాల్గొన్నారు

# నిలిచిన విద్యా బోధన

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నారు. విద్యా బోధన జరిగేలా ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సమ్మె విరమణ అయ్యేంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు కేజీబీవీలో విద్యాబోధన చేస్తారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా విద్యాశాఖలో పలు కార్యాలయాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలోకి దిగడంతో ఆయా కార్యాలయాల్లో సైతం పనులు స్తంభించిపోయాయి. నేటికీ ప్రభుత్వము స్పందించకపోవడంతో ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. వేతనాలను పెంచాలని సర్వీసు క్రమబద్ధీకరించాలని నెలవారీగా వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో 12 రోజులుగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సంవత్సరాల తరబడి ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. సర్వీసు క్రమబద్ధీకరించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 18 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. 4000 వరకు విద్యార్థులు చదువుతున్నారు. బోధన, బోధ నేతరసిబ్బంది కలుపుకొని 260 మంది వరకు ఉన్నారు. వీరంతా సమ్మెలో ఉండడంతో పాఠశాలల్లో కార్యాలయాల పనులు స్తంభించిపోయాయి. ఇది ఇలా ఉండగా ఉద్యోగులు ఉపాధ్యాయులు చేస్తున్న సమ్మెకు వివిధ రాజకీయ పక్షాలు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు. నిరసన దీక్ష శిబిరాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని వారు చేస్తున్న కార్యక్రమానికి మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వము స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల సంక్షేమం దృశ్య ప్రభుత్వము స్పందించి వెంటనే వారి సమస్యలు పరిష్కరించి విద్యా బోధన కొనసాగేలా చూడాలని పలు రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

ఖమ్మం పట్టణంలో ఆదివారం నాడు మయూరి సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , టి ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి వెన్నెలక్క ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు పాతకోటి నరసింహారావు మాట్లాడుతూ శనివారం రోజున జరిగిన శాసన సభ మండలలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిరుద్యోగ కళాకారుల గురించి ప్రస్తావించడం జరిగిందని . గత ప్రభుత్వం ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు అన్యాయం చేశారని మండిపడ్డారు . శాసన మండల లో ప్రసావిస్తూ కళాకారులందరినీ ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి చట్టసభలో విన్నవించడం జరిగిందని అందుకు గాను పాలాభిషేకం చేయడం జరిగిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కర్ష పుల్లయ్య , బొడ్డు నాగేశ్వర్ రావు , గుడిపల్లి పుల్లారావు , కొచ్చర్ల గురవయ్య , శ్రీకాంత్ , పొలూరి రాము , ఎస్కే ఫక్రుద్దీన్ , నరాటి చంద్రమోహన్ , గాదరి వెంకన్న , మాతంగి రాందాస్ , అద్దంకి నరసింహారావు , పేరాల నాగేశ్వరరావు , చేట్టి పొంగు నాగరాజు , దంతాల నారాయణ , పెద్దపాక విజయ్ , రాంబాబు , బుచ్చయ్య , ఇందు జైన్ , కాలంగి లలిత , కొమ్ము రమ తదితరులు పాల్గొన్నారు .

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి .... మంత్రి తుమ్మల

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ గారు, దీదిది అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు, కార్పోరేటర్లు కమర్తపు మురళి గారు, మలీదు వెంకటేశ్వర్లు గారు, లకావత్ సైదులు గారు నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు, పాలెపు వెంకటరమణ గారు, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఆశాలకు కనీస వేతనం 18000 అమలు చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:*



ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000గా నిర్ణయించి వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి 31 వరకు జరిగే జీబుజాత ఈ నెల 25 నల్గొండకు చేరుకుంటుందని ఆ జాతకు ఆశా కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆదివారం జీబుజాత కరపత్రాలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశాల సేవలు మరువలేవని కరోనా సమయములో ప్రాణాల సైతం లెక్క లేకుండా ప్రజలకు సేవ చేశారని సమస్యలను పరిష్కరిస్తామని విస్మరించారని ప్రతిపక్షంలో ఉన్న నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 18000 అమలు చేస్తారని వాగ్దానం చేసి నేడు పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించి పీఎఫ్, ఈఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటమ్మ, జహీరా, లక్ష్మీ, పార్వతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:*



హాలియా లోని న్యూ కిడ్స్ పాఠశాలలో ఆదివారం నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన 200708 పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 16 సంవత్సరాల తర్వాత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా సమావేశమై ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చెప్పిన ఉపాధ్యాయులను సైతం పూర్వ విద్యార్థుల సమావేశానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆరోజు మీరు అందించిన విద్య ద్వారా పొందిన జ్ఞానమే నేడు మేము జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి తోడ్పడిందని తెలిపారు. అనంతరం తమతో పాటు చదువుకొని అకాల మరణం చెందిన పూర్వ విద్యార్థులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో శివ, రాజశేఖర్, మహేష్, రమ్య, మోనిక, రేణుక, సబియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ హమాలీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*పెద్దవూర, డిసెంబర్ 22 ప్రభాతవార్త:*



గ్రామీణ హమాలీ కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీఐటీయు మండల కమిటీ సభ్యులు ఎస్.కె.బషీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పర్వేదుల గ్రామంలో సీఐటీయు యూనియన్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సహాయ కార్యదర్శిగా శోభన్ బాబు

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 22:*



నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సహాయ కార్యదర్శిగా అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన కొండూరు శోభన్ బాబు ఆదివారం నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. వాసవి క్లబ్ లో చురుగ్గా పాల్గొంటూ మధురైలో ఐకాన్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ బెస్ట్ రీజన్ చైర్మన్ గా అవార్డు సైతం అందు కున్నారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ సంఘ బలో పేతానికి కృషి చేస్తూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడానికి పాటు పడతానన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిపోల్ యాదగిరి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, వెంపాటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, చీదళ్ల లింగయ్య, తేలపోలు శేఖర్, వీరమల్ల కృష్ణయ్య, కొత్తమాసు శ్రీనివాస్, బచ్చు సతీష్, వెంకన్న, మంచుకొండ వెంకటేశ్వర్లు, కొండూరు వెంకటేశ్వర్లు, సముద్రాల దామోదర్, శ్రీనివాస్, మహేష్, అరవింద్, తదితరులు అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పరిశుద్ధ తిత్వ లూథరన్ సంఘమూ యువజన క్రిస్మస్ వేడుకలు

**పవిత్రమూర్తి ఏసుక్రీస్తు జననం ఒక స్ఫూర్తిదాయకం పాస్టర్ జాన్ రాజు**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:** సమాజంలో శాంతిని పెంపొందించి అందరికీ ప్రేమను పంచేందుకు జన్మించిన పవిత్రమూర్తి ఏసుక్రీస్తు జననం ఒక స్ఫూర్తిదాయకమని, పాస్టర్ జాన్ రాజు అన్నారు, ఆదివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ లూథరన్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు, చర్చి ల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో సంఘ సభ్యులు దైవజనులతో పండగ వాతావరణం నెలకొంది, ఈ సందర్భంగా పాస్టర్ జాన్ రాజు మాట్లాడుతూ యేసుక్రీస్తు మనుషులను



ప్రేమించాలని, వారితప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసుప్రభువు అని అన్నారు, యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయన్నారు, శాంతి, కరుణ, సహనం, ప్రేమను యేసుక్రీస్తు చాటారని గుర్తు చేశారు. ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు లభించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. సంఘ కాపరి పి రమేష్ బాబు, సంఘ అడ్మినిస్ట్రేటర్ దీపంగి, కోటేశ్వరరావు, సంఘ ట్రెజరీ సు జీవన్ బాబు, ఏ జాకోబు రావు, సంఘ యువజనలు సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

**చింతపల్లి, డిసెంబర్22, ప్రభాతవార్త:** అక్రమంగా గోవులను కసాయికి తరలిస్తున్న వాహనాలను పట్టుబడి చేసినట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండ మల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్ , బొలేరో గూడ్స్ వాహనాలలో 12 ఆవు లేగ దూడలను ఒకదానిపై ఒకటి వేసి



హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా ఆదివారం పట్టుబడి చేసినట్లు తెలిపారు. వాహనాలను స్వాధీనపరుచుకొని గోవులను నాగర్ కర్నూల్ జిల్లా గురునానక్ గోశాల వెల్దాండాకు పంపి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## 30 టన్నుల నిషేధిత నల్లబెల్లం పట్టివేత

*... తుంగతుర్తి డిసెంబర్ 22 ప్రభాతవార్త*



నిషేధిత నల్ల బెల్లం అక్రమంగా వాహనంలో తరలిస్తుండగా ఆదివారం తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల ఎక్స్ రోడ్డు వద్దఎక్సైజ్ . టాస్క్ ఫోర్స్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. ఈ మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా గో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు సూర్యాపేట జిల్లా టాస్క్ ఫోర్సు బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు ఈ తనిఖీల్లో భాగంగా 30 వేల కిలోల కిలోల నల్లబెల్లం 100 కిలోల పటిక 20 లీటర్ల నాటు సారాయిని అక్రమంగా టీబీ26దిబీ0075 నెంబర్ గల లారీ వాహనంలో తరలిస్తుండగా పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు అట్టి లారీ లో ఉన్న గంగారం అనే ఒక వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు ఏ2, ఏ3, లైన తమన వినీత్ , షైక్ ఫరూక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు ఈ సమావేశంలో తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత టాస్క్ ఫోర్సు సీఐ మల్లయ్య , ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి , రామకృష్ణ మరియు కానిస్టేబుల్ లు ఆంజనేయులు , కొండల్, ఇబ్రహీం, శ్రీకాంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్22, ప్రభాతవార్త:** వేగంగా వెలుతున్న కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటన హుజూర్ నగర్ మండలంలోని వేపల సింగారం శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం ఉదయం హుజూర్ నగర్ నుండి వేపలసింగారం వైపు కు వెలుతున్న షిఫ్ట్ డిజైర్ కారు అతి వేగంగా వెలుతూ గ్రామ పొలిమేర మూలమలుపు వద్ద అదుపుతప్పి పంటపొలాల ఫెన్సింగ్ పోల్స్ ను డికొట్టి ఎగిరి వరి పొలాల్లోకి పల్టీ కొట్టిందని తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణనష్టం జరగలేదు. కారు లో ని ప్రయాణికులు స్వల్ప గాయలతో బయటపడ్డారు. ప్రమాద సమయంలో ఓ మైనరు బాలుడు కారుని నడుపుతున్నట్లు , కారు లో మరో మైనర్ బాలుడు కూడా ఉన్నట్లు వారు తెలిపారు. కాగా ఈ ప్రమాదానికి అతివేగం కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కారులో ఉన్న ఇద్దరికీ ఎలాంటి ప్రమాదం జరగక పోవడం తో అక్కడున్న వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘ టన పై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**
**Case No. 175/MSEFC/2024**
Dispute Between:
**M/s. Bhagirath Inks Pvt Ltd,**
16/D, IDA Kattedan, RR District-500077. **...CLAIMANT**
Vs
**M/s. Rainbow Polymer Industries,**
Sy.No.1322, Lingagiri Road, Huzurnagar, Suryapet-508204. **...RESPONDENT**
**NOTICE**
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M). Ranga Reddy District -Pin code-501510 on **16.11.2024 at 3.00 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//**

# ముమ్మరంగా యాసంగి వ్యవసాయ పనులు

*నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలో యాసంగి వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వరి నాట్లు వేసే కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేసింది. ఆన్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల చేయడంతో రైతులకు ప్రయోజనము కలుగుతుంది. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో ఎడమ కాలువ పరిధిలో మేజర్ కాలువల కింద నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. జనవరి మొదటి వారం లోపు నాట్లు పూర్తిచేసేందుకు రైతులు కార్యాచరణను రూపొందించుకున్నారు. వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. శ్రీ వరిసాగు కూడా అమలు చేస్తున్నారు. ఈ పద్ధతిలో రైతులకు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. ఈ క్రమంలోనే రైతులు శ్రీ వరి వెదజల్లే పద్ధతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పద్ధతులపై రైతులు అవగాహన పెంపొందించు కుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. మండలంలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలో అధిక గ్రామాలు శ్రీవారి సాగు అమలకు చర్యలు తీసుకుంటున్నారు. రైతు భరోసా అందజేయాలని రైతులు కోరుతున్నారు.



వానాకాలం సీజన్లో కూడా రైతు భరోసా ఇవ్వలేదని యాసంగి సీజన్ ప్రారంభమైనందున వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని రైతులు కోరుతున్నారు. సన్న చిన్న కారు రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది ఎరువుల ధరలు కూడా పెరగడంతో రైతులపై భారం పడింది. కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలని రైతులు కోరుతున్నారు. పది రోజుల్లో యాసంగి వరి నాట్లు వేసే కార్యక్రమము ముగించేందుకు రైతులు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని మేజర్ కాలువల కింద సాగుచేసిన నిర్దేశించిన ఎకరాలకు నీరు అందేలా చేసే రైతులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



*మునగాల డిసెంబర్ 22 ప్రభాతవార్త*

రామానుజన్ జయంతి సందర్భంగా "జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సాంఘిక సంక్షేమ గురుకుల మునగాల పాఠశాల నందు ఆదివారం ఘనంగా జరుపుకోవటం జరిగింది. ఈసందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామానుజన్ జీవితం లోని కొన్ని సంఘటన లను, భారతీయ గణిత మేధావుల ఆవిష్కరణ లను వివరించారు. అధ్యాపకులు నరేష్, రాంబాబు నిజజీవితం లో గణితం యొక్క ప్రాముఖ్యత ను తెలియజేసారు. టీజీటీ రాధ, వెంకటరమణ, ఉపేందర్ విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొంద్నిచుకోవాలని, గణితం పట్ల అభిరుచి ని, ఆసక్తి ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాథ్స్ టాలెంట్ టెస్ట్, మాథ్స్ క్విజ్ మరియు మాథ్స్ మోడల్స్ నందు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి ఉపాధ్యాయులు,శ్రీరామ్, నాగేశ్వరావు చేతుల మీదుగా బహుమతులను అందించడం జరిగింది. విద్యార్థులు బహుమతుల స్వీకరించిన తరువాత వాటి ని రామానుజన్ నెంబర్ గా పిలువబడే "1729 "గా అమర్చారు. ఈ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు శ్రీరామ్, నాగేశ్వరావు, నరేష్, రాంబాబు, రాధ, వెంకటరమణ, ఉపేందర్ ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు .

## ఉప్పలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

*కోదాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:*

ఉప్పలమ్మ తల్లి దీవెనలతో రవాణా, వర్తక,వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, విద్య, ఉపాధి రంగాలు సుభిక్షంగా ఉండాలని పలువురు నాయకులు, పుర ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉప్పలమ్మ తల్లి పండుగ సంధర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు కోదాడ ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు,



కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ ఎలమందల నరసయ్య, టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పైడిమర్రి వెంకటనారాయణ,దొంగరి శ్రీను, విలాస కవి నరసరాజు, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు

*నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



స్థానిక గ్రంథాలయానికి ప్రభుత్వము పోటీ పరీక్షల పుస్తకాలను సరఫరా చేసినట్లు గ్రంథాలయ అధికారి సర్వయ్య తెలిపారు. గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కొత్తగా పుస్తకాలను ముద్రించి పంపించారని పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయని తెలిపారు.

## ఘనంగా వెంకట స్వామి 10వ వర్ధంతి

*అనంతగిరి డిసెంబర్ 22 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో దివంగత కాకా వెంకట స్వామి 10వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్ కాక వెంకట స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ భారత పార్లమెంటు సభ్యుడుగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జగదీష్, రికార్డు అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ




## టీ సి సి పరీక్షలు

*నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ లో భాగంగా నిర్వహించే లోయర్ , హయ్యర్ గ్రేడ్స్ డ్రాయింగ్ ఎంబ్రాయిడరీ పరీక్షలు వచ్చే జనవరి 11 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు పరీక్షల షెడ్యూల్ ను ప్రకటించారు. ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగున్నర వరకు పరీక్షలు జరుగు తాయని అధికారులు పేర్కొన్నారు. టైలరింగ్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మాత్రం తమ వెంట కుట్టు మిషన్ తెచ్చుకోవాలని కోరారు.

## సర్వీస్ క్రమబద్ధీకరించాలి

*నడిగూడెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సర్వీసును క్రమబద్ధీ కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సంవత్స రాల తరబడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. గతంలో సమస్యలు పరిష్క రించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ పాలకులు స్పందించలేదన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి సర్వీసును క్రమబద్ధీకరించాలన్నారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో రకాల విధులను నిర్వహిస్తూ విలువైన సేవలు అందిస్తున్నందున గుర్తించాలన్నారు.

## నేడు రేపాల లో విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

*మునగాల డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రేపాల సబ్ స్టేషన్ నందు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రేపాల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏ ఈ వికాస్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలందరూ విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వినియోగదారులు అనుకూలంగా పనులు చేపట్టు కోవాలన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

*చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన అబ్బదాసి యాకయ్య, గిరగావ్ సుభద్రలు అనారోగ్యానికి గురయ్యారు, దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకున్నారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ప్రభుత్వం చెక్కులు మంజూరు చేసింది. అట్టి చెక్కులను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్, ఉప్పరి వీరస్వామి, మండల రవి, కుండే భద్రయ్య, మొర్రి వీరస్వామి, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్, తాళ్ల సమ్మయ్య, కంచ అశోక్, అబ్బదాసి సుధాకర్, కాంగ్రెస్ యూత్ నాయకులు సాయి, వినోద్, జన్ను శ్రీకాంద్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలనుపరామర్శించిన మాజీ మంత్రి

*కొడకండ్ల, డిసెంబరు22 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలంలోని పలు గ్రామాలలో మృతిచెందిన, అనారోగ్యం పాలైన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా నర్సిగాపురం గ్రామంలో పనస చంద్రమౌళి తండ్రి పాపయ్య ఇటీవల మృతిచెందగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అలాగే కప్పల రాజాలు ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి కుటుంబాన్ని, ఎడునుతుల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లవెంకన్న తల్లి అనారోగ్యంతో ఉప్పలమ్మ మృతిచెందారు. అదేవిధంగా ఇటీవల



రోడ్డు ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన్న గట్టిగుర్ల నాగరాజును కుటుంబాలను దయాకర్‌రావు పరామర్శించి వారి కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు. కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, మాజీ జీసీసీ చేర్మెన్ అభిమాన్‌గాంధీ నాయిక్, పట్టణ అధ్యక్షుడు మాసరం వెంకటనారాయణ, పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరసోములు, నాయకులు కప్పల శ్రీనివాస్, ఎలికట్టే సోమన్న, లింగయ్య,పి సమ్మయ్య, హరీష్, మధు, పనస రాజు, యాకేష్, ఇరు గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన కొమ్మూరి

*బచ్చన్నపేట, డిసెంబరు22 ప్రభాతవార్త :*



బచ్చున్నపేట మండలం పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆరుగొండ పరుశురాములు సతీమణి జ్యోతి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జనగామ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందనీ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చున్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మండలఅధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, పడమటి కేశ్వపూర్ గ్రామశాఖ అధ్యక్షులు నరసింహయాదవ్, నాయకులు జంగిటి విద్యనాథ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కొమ్మూరి

*నర్మెట, డిసెంబరు22 ప్రభాతవార్త :*



నర్మేట మండలంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు బాధితులకు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం అందచేశారు. ఈసందర్భంగా నర్మేటకు చెందిన కన్నెబోయిన రామకృష్ణకు రూ.55వేల విలువైన సీఎంఆర్ చెక్కు అందించగా, బానోత రాఘు కు కృత్రిమకాలు మార్చుడానికి గాను రూ. 1.25లక్షల విలువైన చెక్కు, అదేవిధంగా కన్నెబోయిన గుడెం బిక్యతండాకు చెందిన భుక్య సరిత (డిస్కులు)కు రూ.2.50లక్షల సీఎంఆర్ ఎల్ఓసీలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహ్మారెడ్డి, సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, నర్మేట కాంగ్రేస్‌పార్టీ మండలఅధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, ఓబిసి సేల్ మండలఅధ్యక్షుడు బండి అశోక్, కిసాన్‌సెల్ మండలఅధ్యక్షుడు చేవుల పర్షరాములు, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ధరవత్ లక్ష్మీ, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, హనుమంతపురం గ్రామశాఖ అధ్యక్షుడు కాలునాయక్, అశోక్, నర్మేట ఉపాధ్యక్షుడు కొన్నే ఆంజనేయులు, సీనియర్ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**- మణుగూరు ఏరియా అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మణుగూరు ఏరియా పీవీకాలనీల్ అంబేద్కర్ అభిమానసంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావిని అవమానపరిచే విధంగా మాట్లాడడం ఎంతో బాధాకరమన్నారు. ఇప్పటికైనా అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని బాబాసాహెబ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్, సీహెచ్.కాంతారావు, ఆర్.విద్యాసాగర్, శ్రీకాంత్, వి.ముత్యాలరావు, డి.వంశీ, కె.సాయివర్ష, పి.భార్గవసాయి, జాషువ, పాల్, ఈశ్వర్, అభినవ్, బి.వికాస్, డి.యశ్వంత్, అశ్విత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి- టిపిటిఎఫ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ.... రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

*దుమ్ముగూడెం,డిసెంబర్ 22, ప్రభాతవార్త :*

ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్‌తో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఎడమ కాలు విరిగి (ఫ్యాక్చర్) తీవ్రంగా రక్త స్రావం అయిన ఘటన శనివారం సాయంత్రం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య (73) భద్రాచలం నుండి వచ్చిన ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుండి అతి వేగంతో వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వెంకటారామయ్య కు ఎడమ కాలు (ఫ్యాక్చర్) విరిగి తీవ్రంగా రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన 108 కు ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన అమరేశ్వర్ కిషన్

*బచ్చన్నపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త :*



స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మార్యద పూర్వకంగా అమరేశ్వర్, కిషన్ కలిశారు. సీఎం కప్ 2024లో భాగంగా జనగామ మినీ స్టేడియంలో జిల్లా పారాస్పోర్ట్స్ నిర్వహించగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని కోడవటూరు గ్రామానికి పి.అమరేశ్వర్ తమ్మడపల్లి గ్రామానికి చెందిన మట్టి కిషన్ జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలోని పారాపోర్ట్స్‌లో భాగంగా దివ్యాంగుల వీల్‌చైర్ క్రికెట్, దివ్యాంగుల వీల్‌చైర్ వాలీబాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. ఈసందర్భంగా వారికి స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందనలు తెలియచేశారు.

## కెనాల్ కాల్వ పునరుద్దరణ పనులు ప్రారంభం

*రఘునాథపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త :*



బోయినగూడెం నుండి నవాబుపేటకు వెళ్లే కెనాల్‌ను స్థానిక ఎమ్మెల్యే కడియంశ్రీహరి ఆదేశాలమేరకు ఇటీవల మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించడం జరిగింది. ఈ విషయమై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంట్రాక్టర్‌తో మాట్లాడి కాలువ పునరుద్ధరణ పనులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఇట్టి పనులవల్ల సుమారు ఐదువేలఎకరాలు కంచనపల్లి, గబ్బెట, కన్నాయిపల్లి. కోడూరు గ్రామాల రైతులకు ఉపయోగంగా ఉంటుందని, మండల పార్టీ పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్. కావటి భాస్కర్‌యాదవ్, లోనే రవీందర్, కడుదుల హరినాథ్, విజయమేరీ, లక్ష్మారెడ్డి, వి.కనుములవెంకట్ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, కర్నే, అశోక్, లోనే శ్రవణ్‌కుమార్, గ్రామపార్టీ అధ్యక్షులు లోనేసోమాజి, బండివెంకన్న, అశోక్. లోనే లక్ష్మయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

## అబాకస్,వేద గణిత పోటీలలో విజయం సాధించిన శ్రీ నారాయణ విద్యార్థులు

*గణపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త*



పరకాలలో జరిగిన జోనల్ స్థాయి అబాకస్, వేద గణిత పోటీలలో మండల కేంద్రం లోని శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. వేద గణిత పోటీలో టి.యోగశ్రీ ద్వితీయ, జూనియర్ లెవల్ 1లో ఎ.హంసిక ప్రథమ ర్యాంకు, అబాకస్ పోటీల్లో సీనియర్ లెవల్4లో సిహెచ్. అక్షయ ద్వితీయ ర్యాంకు విజయం సాధించినట్లు తెలిపారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అంద జేసి అభినందించారు. చైర్మన్ ఎన్.రవి, కరస్పాండెంట్ ఎ.భాను చందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, ఉపాధ్యాయులు శిరీష, రమ, ప్రశాంత్ ఉన్నారు.

## నేడు స్వామివారి హుండీ లెక్కింపు

*కాళేశ్వరం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను నేడు 10 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో ఎ, మారుతి ఒక ప్రకటనలో తెలిపారు కావున అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సకాలంలో పాల్గొని లెక్కింపు కార్యక్రమానికి సహకరించాలని ఈఓ కోరారు.

## గ్లోబల్ ప్రచారాలను పలిమెల మండల ప్రజలు నమ్మరు

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందెర రాజేందర్**

*పలిమెల, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి భూములను కట్టబెట్టాలని మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు పై చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ పలిమల మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆదివారం తెలిపారు. దుదిల్ల కుటుంబం మారుమూల ప్రాంతమైన పలిమేల మండల ప్రజలపై వారు చూపిస్తున్న ప్రేమ అభిమానానికి వారు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజాక్షేత్రంలో తప్పకుండా ప్రజలు శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరని, పలిమెల మండల ప్రజలకు ఎవరు ఎలాంటి నాయకులో, దోచుకొని దాచుకునే వారు ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. టిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని లెంకలగడ్డ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కోయల్ కార్ సతీష్ కుమార్, మైనార్టీ నాయకులు ఎస్.కె హోలీ హైదర్, కమ్మల శ్రీనివాస్, నానువాల తిరుపతి, బండారి సంతురి లక్ష్మణ్, చెన్నూరు చంద్రకళ, మడప రమ, చెన్నూర్ జయ, ఆత్కూరు సమ్మయ్య తదితరులు ఖండిస్తున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఈరోజు ఆదివారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంటులో అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదని ఎమ్మెల్యే అన్నారు. ఏడు జన్మలలో భగవంతుడి నామాన్ని జపిస్తే స్వర్గంలో స్థానం దొరుకుతుందో లేదో కానీ, అంబేద్కర్ నామాన్ని జపిస్తే మాత్రం రాజకీయ, సామాజిక, ఆత్మ గౌరవం తో కూడిన జీవితం మాత్రం తప్పక లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు పరిచి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు అని ఎమ్మెల్యే అన్నారు. మనుస్మృతి ని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే, అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతను ప్రతీ సారి హేళన చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. అమిత్ షా వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే......:** భూపాలపల్లి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి టౌన్, భూపాలపల్లి రూరల్, గణపురం, చిట్యాల , టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 183 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.53 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు

*కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారేపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్ర అయ్యప్పస్వామి ఆలయంలో సామూహిక భిక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ దంపతులు జక్కు శ్రీహర్షిణిరాకేష్ కుటుంబ సమేతంగా అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని, వారి అనుగ్రహంతో విజయాలు సాధించి అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు.

## 10లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలి

**ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి**

*మలహర్ రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పదవ తరగతి ఉత్తీర్ణతలో 100 లక్ష్యంగా ముందుకు సాగాలని తాడిచర్ల జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి అన్నారు. ఆదివారం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. విద్యార్థులు 10 పరీక్షల్లో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉండాలని వారు అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల విభాగం మండల అధ్యక్షులుగా లెల్ల జక్కు

*మహాముత్తారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం మండల కమిటీని జిల్లా అధ్యక్షులు కొడారి సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షులుగా లెల్ల జక్కయ్య, ఉపాధ్యక్షులుగా కొడపర్తి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా మల్కం లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా గోగు సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా లింగమల్ల రంజిత్, కోశాధికారిగా గాదె సారయ్య, గౌరవ అధ్యక్షులుగా సంది సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా మడప నగేష్, వేముల అనిల్ కుమార్, కొర్రల్ల రవి, ప్రవీణ్, ఇరికి రాజు, చిర్ర దాస్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

*మహాముత్తారం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన పక్కల రాజబాబు తన రూ.20000ల విలువ గల మొబైల్ ఫోన్ తన బైక్ పై వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని ప్రదేశంలో కోల్పోగా వెంటనే అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ లో తన ఫోన్ పోయినట్లుగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తన పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఆచూకీ కనుక్కొని ఆదివారం బాధితుడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేక దొంగిలించబడిన పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ కనిపెట్టి బాధితులకు అప్పగించబడునని ఈ సందర్భంగా అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలియజేశారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

*కాళేశ్వరం,డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం మద్దులపల్లిలో మంథని కి చెందిన పటేల్ ఐకేర్ వ్యవస్థాపకులు బుద్దారీ సతీష్ కుమార్, రంజిత్ పటేల్, వారి సహకారంతో మద్దులపల్లి, పలుగుల, కుంట్లం, గ్రామాలకు చెందిన పలువురికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు వారు మాట్లాడుతూ కంటిలో శుక్లాలు, తెరిజియం, రిజినాతో బాధపడుతున్న వారికి బీపీ, రక్తపరీక్షలు నిర్వహించారు ఉచిత కంటి ఆపరేషన్ చేసుకునేవారు కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆస్పత్రిలో కంటి వైద్యం చేయించుకోవాలని వారు సూచించారు త్వరలోనే వివరాలు తెలియ పరుస్తామని అన్నారు కంటి వైద్యం కొరకు వెళ్లే వారికి తామే స్వయంగా రవాణా భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు



ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి రాజేందర్, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిట్టూరి రాకేష్, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ, పూతల శ్యామ్, మచ్చ రాజేష్, గట్టయ్య, స్థానికులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నిర్ణయం సబబే

: మాజీ సెన్సార్ సభ్యుడు వనమా



**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త** సినిమా విడుదల సమయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన సందర్భంగా ఇటీవల చోటు చేసుకున్న సంఘటన ఆధారంగా ప్రభుత్వం ఇకపై ప్రత్యేక ప్రదర్శనలు, సినిమా టికెట్ రేట్లు పంపుపై తీసుకున్న నిర్ణయమే ఆ మాజీ సెన్సార్ బోర్డ్ సభ్యుడు వనమా వెంకటేశ్వర్లు అన్నారు. సినీ పరిశ్రమలో ఒకరిద్దరి ఆధీనంలోనే సినిమా థియేటర్లు ఉంచుకొని, వారి సినిమాలు విడుదల చేసుకుంటూ వేల కోట్ల రూపాయలు దండు కుంటున్నారని ఆరోపించారు. చిన్న సినిమాలు విడుదలకు సినిమా థియేటర్లు దొరకక అప్పుల పాలై ఆ పెద్దలకు అమ్ము కుంటూ సినీ పరిశ్రమ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినీ మోజులో పడి సామాన్య జనం వేల రూపాయల టికెట్లు పెట్టి కొనుక్కొని ప్రాణాల మీదకు తీసుకురావద్దని తెలిపారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపిజివిబి

**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మారుమూల గ్రామాలలోని ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనుందని ఏపీజీవీబీ చిట్యాల శాఖ మేనేజర్ అల్లాడ సుజిత తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశాను సారం 2025 జనవరి 1 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనున్నదని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలోని 493 ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుశాఖలు, 9 రిజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం కానున్నాయని వివరించారు. ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో బ్యాంకు సేవలు నిలిచిపోతాయని, ఖాతాదారులు గమనించాలని కోరారు.

## మాల మహానాడు మండల అధ్యక్షునిగా వెంకటేష్



**చిట్యాల, డిసెంబర్ 22, ప్రభతవార్త** మాల మహానాడు మండల అధ్యక్షునిగా దాసరి వెంకటేష్ ను నియమిస్తూ మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపిజివిబి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పరిగణించబడుతుందని ఆ బ్యాంకు అమ్మనబోలు శాఖ మేనేజర్ బి.కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేస్తూ ప్రతి రాష్ట్రానికి ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ మార్పుల్లో బాగంగా తెలంగాణలో 493 బ్రాంచీలు, 9 రిజనల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని వెల్లడించారు.అత్యధిక బ్రాంచీలతో ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఈ విలీనం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.మార్పులను పురస్కరించుకుని ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు బ్యాంకు సేవలు నిలిచిపోతాయని ఆయన తెలిపారు.ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించి బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు.నెట్ బ్యాంకింగ్, ఫోన్‌పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఏటిఎం లాంటి సేవలకు అంతరాయం ఏర్పడనున్న నేపధ్యంలో ఈ నెల 27లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ ఆర్థికలావాదేవీలను నిర్వహించుకోవాలని అన్నారు.జనవరి ఒకటి నుండి మెరుగైన సేవలను ఖాతాదారులకు అందిస్తామని అన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం - ఎస్‌సివిఎన్

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగిన యువకులు సామాజిక స్పృహతో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే నిశ్చయంతో ఎస్‌సివిఎన్ ఫౌండేషన్‌ను స్థాపించి ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తాన్ని అందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు.ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో భాగంగా మడలంలోపి ఔరవాణి గ్రామానికి చెందిన నడిగోటి గోపాల్ అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరి చికిత్స పొంతుతున్నారు.ఆర్థిక సరిస్థితి అంతంతంగా ఉన్న వారికి రూ.10,000/-లు అందించి వారికి ధైర్యాన్ని కల్పించారు.

## ఎల్లమ్మను పరామర్శించిన బత్తుల ఉషయ్య

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



చౌడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకురాలు మాజి వార్డు సభ్యురాలు చెరుకుపల్లి ఎల్లమ్మ ఇటీవలి రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డిలు ఎల్లమ్మను ఆమె నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పార్టీకి తను అందించిన సేవలను కొనియాడుతూ ఆమె చికిత్సకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పరామర్శించిన వారిలో మాజి ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్,దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, నర్రా వెంకట్ రెడ్డి, అలూరి రవీందర్ రెడ్డి, అలుగుబెల్లి శంకర్ రెడ్డి, చెరుకుపల్లి సైదులు, గంట వెంకట్ రెడ్డి, దామర శాంతి కుమార్, మునుగోటి గోపాల్, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, మర్రి వంశీధర్ రెడ్డి, చెరుకుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ్మారెడ్డికి నివాళులు అర్పించిన నాయకులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**




చౌడంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట నర్సింహ్మారెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఆయన దశదిన కర్మకు హాజరయిన మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు వడెడ భూపాల్ రెడ్డిలు నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి గ్రామంలో పార్టీ కార్యకలాపాలకు, సర్పంచ్ ఎన్నికల సమయంలో చేసిన సేవలను గుర్తుచేసుకుని కొనియాడారు.నర్సింహ్మారెడ్డి కుమారుడు నర్రా సందీప్ ,కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నివాళులు అర్పిండిన వారిలో పార్టీ నాయకులు మాజి ప్రజాప్రతినిధులు దామర ఉదయ్ కుమార్, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, నర్రా వెంకట్ రెడ్డి , దామర శాంతి కుమార్, మునుగోటి గోపాల్, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, మర్రి వంశీధర్ రెడ్డి, చెరుకుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీని బలోపేతం చేద్దాం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**




రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేద్దామని పార్టీ మండల ఇంచార్జ్ పీక వెంకన్న పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బూత్ స్థాయి కమిటీల నాయకులే పట్టుకొమ్మలన్నారు అనంతరం నూతన బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 62వ బూత్ అధ్యక్షుడు సోమగోని నర్సింహా, 63వ బూత్ అధ్యక్షుడు రాచకొండ నరేష్, 64వ బూత్ అధ్యక్షుడు మెళ్ళ పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్య గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్, బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్ సీనియర్ నాయకులు పావని వాసుదేవ్, రాచకొండ మల్లేష్, సిందం లింగస్వామి, నీల నర్సింహా బుస్సు నర్సింహా, నల్లగంటి సైదులు, రమేష్, అంజయ్య, అరవింద్, సురేష్, వెంకటేష్, హరికృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలి

**నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన మండల ఆర్యవైశ్యులు**

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

సమాజంలో వివక్షకు గురవుతున్న ఆర్యవైశ్యుల ఐక్యతకు పాటుపడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేసి అన్ని రంగాలలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యం కలిగేలా కార్యక్రమాలను చేపట్టాలని నార్కట్‌పల్లి మండల ఆర్యవైశ్యులు విజ్ఞప్తి చేశారు.ఆదివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన తేలుకుంట్ల చంద్రశేఖర్‌ను మండల ఆర్యవైశ్య నాయకులు సన్మానించి అభినందించి మాట్లాడారు.జిల్లా కార్యవర్గంలో నార్కట్‌పల్లి మండల నాయకులకు ఉచిత స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా గ్రామాలలో ఉన్న ఆర్యవైశ్యులందరినీ ఏకతాటిపై నడిపించేందుకు అందరం కలిసి మెలిసి కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, దోసపాటి ప్రసాద్, నూతన జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రత్యేక సలహాదారులు దోసపాటి విష్ణుమూర్తి, ఉపాధ్యక్షుడు దేవరశెట్టి నారాయణ, బండారు రాంబాబు, వల్లా వాసుదేవ్, కర్నాటి శ్రీనివాస్, గంధం భాస్కర్, బాశెట్టి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, ఇడుకుళ్ళ సంపత్, నల్లగొండ శ్రీనివాస్, బండారు రమేష్, మహిళా విభాగం సభ్యులు కర్నాటి రమాదేవి, దాచేపల్లి శ్రీదేవి, బాశెట్టి మాధురి, నల్లగొండ శిల్ప,నల్లగొండ గీత, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య,మండల ఆర్యవైశ్యులు దోసపాటి కోటయ్య, దోసపాటి రఘు, అమరవాది రాములు, బండారు శ్రీనివాస్, మంచికంటి శ్రీనివాస్, అర్థం శ్రీనివాస్, అర్థం శేఖర్, బండారు శేఖర్, దాచేపల్లి రవి, బూర్గు జనార్దన్,దోసపాటి వేణు, నల్లగొండ రాంబాబు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పదమూడవ రోజు నిరవధిక సమ్మె

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 22**

నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పదమూడవ రోజు నిరవధిక సమ్మె ఉధృతంగా కొనసాగుతుంది. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మోనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం వీరు చేసిన నిరసన కార్యక్రమాలకు 13.09.2023 న హన్మకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారు 1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే





స్కేల్ అమలు చేయాలి. 2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 3. సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 4. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి. 5. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి. జిల్లాలో ఉన్న 1111 ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తా మని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ గౌరవ సలహాదారులు ఎమ్. నీలాంబరి పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి కోశాధికారి పుష్పలత సాయిల్ ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు, ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు మరియు రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు టియుపిఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తీకుల్ల సాయిరెడ్డి , జిల్లా ప్రచార కార్యదర్శి కంచనపల్లి విజయకుమార్ , దిండి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, దీగినీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, జిల్లా కార్యదర్శి ఏడుకొండలు జగతి టి వెంకటేశ్వర్లు, పి ఆర్ టి యు టి ఎస్ తిప్పర్తి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, హాజరై మద్దతు తెలిపారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి పదవి డా.బీ.ఆర్.అంబేద్కర్ భిక్షే





### -అటువంటి అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించడం బాధాకరం

### -మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదివారం తన పర్యటనలో భాగంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .. దేశానికి దిశ నిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా అమిత్ షా మాట్లాడారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఎంమన అందరికి పదవుల వచ్చాయంటే అది అంబేద్కర్ బిక్ష అన్నారు. అనంతరం ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ … ఈ అసెంబ్లీ లో 37 గంటల్లో 8 బిల్లులను ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టమని అన్నారు. ప్రతిపక్షాలు వ్యవహరించిన తీరు బాధకరమన్నారు. సంక్రాంతి కానుకగా రైతు భరోసా ఇస్తామనడం చాలా సంతోషమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులను నింపామన్నారు. గత పదేళ్ళలో ఆలేరు అభివృద్ధి జరగలేదని, మోత్కుపల్లి నర్సింహులు తరువాత ఇప్పుడు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,డిసెంబర్22,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్లంకి రాధాకిషన్, యాదమ్మ మనవడు, వర్కల గ్రామానికి చెందిన కుర్మేటి కృష్ణయ్య మనవరాలు జన్మదిన వేడుకల్లో ఆదివారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల నాయకులు కొండల్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజి సర్పంచ్ గడ్డం పురుషోత్తంరెడ్డి, మాజి ఎంపిటిసి సదానంద్, కాసారపు శ్రీను, ఎలిమినేటి నర్సింహా, సిద్దిక్, మాజి కోఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్‌పాషా, గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ

# నల్గొండ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 22** సి ఎం కప్ పోటీలలో భాగంగా నల్గొండలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ బాలుర జూనియర్ విభాగంలో జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ 105 కిలోల కేటగిరీలో జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల ఆమె దాసరి జయసీల్ కుమార్ ను అభినందించారు. ఆదివారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో సాధించిన మెడల్ ను జయాశీల్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జయాశీల్ కుమార్ ను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ కనబర్చి జిల్లా కు పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సి రెడ్డి, చీఫ్ సెలెక్టర్ అష్రఫ్, కలెక్టర్ సి సి ప్రసాద్, తదితరులు ఉన్నారు

# గుండె ఆపరేషన్‌కు 5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

**చింతపల్లి,డిసెంబర్22,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ జుబేర్ తండ్రి జావీద్ కుమారుడు గుండె సంబందించిన వ్యాధితో గత సంవత్సరకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌ను కలవడంతో ఆయన స్పందిస్తూ తక్షణమే ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు 5 లక్షల రూపాయలను ఎల్‌వోసి ద్వారా అందించారు. ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ అయిన అనంతరం ఆదివారం ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయి రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలుడిని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసు కున్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుం దని హామీ ఇచ్చారు. బాలుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, మాజి కోఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్‌పాషా, మాజి ఎంపి టిసిలు నల్లవెల్లి సదానందం, జుట్టు నరసింహా, కాసారపు శీను, గుణమోని కొండల్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## గడ్డమీది నర్సయ్య గౌడ్ పార్థివ దేహానికి ఘన నివాళులు

**గుండాల ,డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు గడ్డమీది నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సుద్దావైల గ్రామ శాఖ నాయకులు నరసింహ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలోను నరసింహ పాత్ర కీలకంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో సుద్దాల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి మొగిలాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డమీది పరిశురాములు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిర్యాల కుమార్ ,మిరాల ఐలయ్య,యూత్ నాయకులు గడ్డమీది మహోదయ్ గౌడ్,యమగాని వెంకటేష్ గౌడ్ ,సోమయ్య,యాదగిరి,తోటకూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

మండలంలోని టీ. రేపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జెల్ది నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. మృతురాలు కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాస అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ ప్రమీల రాములు, మాజీ ఉప సర్పంచ్ బండ నర్సయ్య, ఏనుత్తుల మచ్చగిరి, నాగసరం మచ్చగిరి, ఏనుగు బిక్షం రెడ్డి,జక్కు భగిరధ్ రెడ్డి,కొప్పుల రాంరెడ్డి ,బండ క్రిష్ణ,ఏనుత్తుల సోములు,ఏనుత్తుల భాస్కర్,కోట నవీన్,ఏనుత్తుల మల్లయ్య పాల్గొన్నారు.



## హోమియోపతి డాక్టర్ పట్టా పొందిన ప్రమోద్ గౌడ్.

**మోత్కూర్ డిసెంబర్ 22 ప్రభాతవార్త.**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఘనగాని నరసింహ రేణుక కుమారుడు ఘనగాని ప్రమోద్ కుమార్ గౌడ్ హోమియోపతి పూర్తిచేసి శనివారం డాక్టర్ పట్టా పొందారుహైదరాబాద్ లోని రామంతపూర్ లో గల జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీలో 2018 లో ఫ్రీ సీట్ సాధించిన సాయి ప్రమోద్ దిగ్విజయంగా తన హోమియోపతి కోర్సును పూర్తిచేశారు. ఈ సందర్భంగా శనివారం హోమియోపతి మెడికల్ కాలేజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. లింగరాజు ముఖ్య అతిథిగా పాల్గొనగా,కె ఎన్ ఆర్ యూ హెచ్ ఎస్ వరంగల్ రిజిస్ట్రార్ డాక్టర్ కె సంధ్యారాణి ల చేతుల మీదుగా పట్టాను పొందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి ప్రమోద్ కుమార్ హోమియోపతిలో తన కోర్సు పూర్తి చేసుకొని డాక్టర్ గా పట్టా పొందడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



## జి వెంకటస్వామికి ఘన నివాళి.

**మోత్కూర్ డిసెంబర్ 22 ప్రభాతవార్త.**

మాజీ కేంద్రమంత్రి జీ వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




## టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు

**గుండాల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి రేగు బాల నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేటికి ప్రజలలో ఆదరణ తగ్గలేదని, ప్రజల హృదయాల్లో నాటుక పోయిందని ,నేటికీ ఎన్టీ రామారావు స్థాపించిన పార్టీకి ప్రజలలో మంచి గుర్తింపుతో నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన తెలంగాణలో ముమ్మరంగా సభ్యత్వం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి నాడు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మదిలో ఉన్నందునే ,ప్రతి ఒక్కరు స్వచ్ఛందగా సభ్యతలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల పార్టీ అధ్యక్షుడు పోలాస్ వెంకన్న, టిడిపి మండలం పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహులు గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తల్లం యాదగిరి, కిషన్, పుట్ల సుధాకర్, నరసయ్య, మాటూరు శేఖర్ పాల్గొన్నారు




## కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్న వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.

**వలిగొండ డిసెంబర్ 22 ప్రభాతవార్త :**


యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ విజ్ఞాన ప్రతిష్టన్,జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు.రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి,పానుమట్టి పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం,వాకిటి రాంరెడ్డి పాల్గొని వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత్ రెడ్డి కి కిసాన్ సేవ రత్న అవార్డు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేసినారు. ఈ గ్లోబల్ సదస్సులో వేణు రెడ్డి,భవాని రెడ్డి,జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు , రైతులు రైతు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రి జి.వెంకటస్వామి వర్ధంతి

**ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఏ. లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఏ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్కీ బేకరీ ప్రారంభం

**బీబీనగర్ డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రి సమీపంలో ఆల్వా రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్కీ బేకర్స్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, రైతు బంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,



మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల గారి శ్రీనివాస్ గుప్త, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, కొలను దేవేందర్ రెడ్డి, ఆల్వా మోహన్ రెడ్డి, కాసుల మహేష్, గండు రమేష్, యాదవ్ బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తల బోయిన గణేష్ యాదవ్, ఆల్వా వీరారెడ్డి, బలవంత రెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, జక్కి నగేష్, గుదే శ్రీశైలం, సామల ప్రవీణ్ రెడ్డి, చెరుకు భాస్కర్ గౌడ్, మీసాల నర్సింహ్మా, బాల్ నర్సింహ్మా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన : చింతల

**భువనగిరి రూరల్ డిసెంబర్ 22 ప్రభాత వార్త :**

భువనగిరి జిల్లా భువనగిరి మండల తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ తండ్రి బోమ్మరపు యాదగిరి గత నాలుగు రోజుల క్రితం మరణించగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి ఆదివారం తాజ్పూర్ వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ఖిర్యకల శ్రీనివాస్,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, జి.శ్రీశైలం, నరేష్ గౌడ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## రావణ నాటకానికి నాలుగు అవార్డులు

మిర్యాలగూడ, డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వారిచే ప్రదర్శించబడిన రావణ నాటకానికి నాలుగు అవార్డులు దక్కినట్లు కళాకేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లిభుజంగరావు, పులి కృష్ణమూర్తిశర్మలు తెలిపారు. ఆదివారం వారు మిర్యాలగూడలో మాట్లాడుతూ శివాని ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్వర్యంలో ఈనెల 12 నుండి20 వరకు జరిగిన నాటిక పోటీలలో తమ ప్రదర్శనకు గాను ఉత్తమ జ్యూరీ అవార్డు, ఉత్తమ నటుడిగా బోయినపల్లి భుజంగరావు, ఉత్తమ సహాయ నటులుగాపుల్లాభట్ల వెంకటలక్ష్మీనారాయణశర్మ, ఉత్తమ సంగీతం సురభి కొండలరావు, వ్యక్తిగత



ఉత్తమ జ్యూరీగా కంబాల శ్రీనివాస్‌లు అందుకున్నట్లు పేర్కొన్నారు. అవార్డులను నాటిక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు తడకమళ్ళ రామచందర్‌రావు, అధ్యక్షులు అకుల సదానందం, పాండవుల హరిప్రసాద్, పరమేశం చేతులమీదుగా అందుకుటున్నట్లు తెలిపారు.




## ఉద్యమ కళాకారుల అధ్వర్యంలో మహేష్‌కుమార్‌గౌడ్‌కు పాలాభిషేకం

మిర్యాలగూడ, డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ నియోజకవర్గ కళాకారుల కమిటి అధ్వర్యంలో ఆదివారం అమరవీరులస్థూపం వద్దమిర్యాలగూడ నియోజవర్గ తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర నాయకులు రామకమల్‌హాసన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నిజమైన కవులను, కళాకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వంవిస్మరించిన కళాకారులకు ఈ ప్రభుత్వం ఊపిరి పోస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో ఉద్యమ కళాకారుల అందరికిఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని శీతాకాలసమావేశాల్లో శాసనమ ండలిలో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం గోసి గొంగడి ధరించి కాలు గజ్జల సవ్వడితో గళాలు విప్పి పాటలు పాడిన నిజమైన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయి ంచడం



హర్షించదగ్గ విషమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారావు తిరుమలేష్, కళాకారుల సంఘం నాయకులు కందుకూరిసుదర్శన్, శ్రీనివాస్, ఎల్లయ్య, సత్యనారాయణ, వేణు, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గణితఫోరం అధ్వర్యంలో కృష్ణకాంత్‌నాయక్‌కు ఘన సన్మానం

మిర్యాలగూడ, డిసెంబర్ 22 (ప్రభాతవార్త)



విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు, పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ జి.రమేష్‌బాబు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డిలు అన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని హయత్‌నగర్‌లో తెలంగాణ గణితఫోరం అధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్‌ను వారు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టిఎంఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అద్దంకి సునీల్, కొరివి కృష్ణ,శ్రీశైలం, శ్రీపతిరావు, అమరేందర్, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

త్రిపురారం. (ప్రభాతవార్త:)

కేంద్రంలోని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పాలు ప్రజా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు గురి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి జాతీయ నాయకులు, రాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్ గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో 259 బిజెపి బూత్ కమిటీ ఎన్నికలు పార్టీ మండల అధ్యక్షులు పానుగోటి హరీష్ ఆధ్వర్యంలో జరిగాయి. బూత్ కమిటీ అధ్యక్షులుగా అంబటి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సాగర్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంకణాల నివేదిత రెడ్డి ఆదేశాల మేరకు



మండలంలోని అన్ని బూత్ లలో నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ సంస్థా గత నిర్మాణంలో భాగంగా బూత్ కమిటీలను పటిష్ట పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొప్పు సోమయ్య, రెబడాల పరమేష్, హుస్సేన్, మహేష్, నాగరాజు, శంకర్, లక్ష్మీనారాయణ, వినోద్ తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

గరిడేపల్లి, డిసెంబర్ 22, (ప్రభాతవార్త :



మండలం పొనుగోడు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రామ్ లక్ష్మమ్మ ఇంటివల కాలంలో అనారోగ్య కారణంతో మృతి చెందింది. దీంతో రామలక్ష్మమ్మ కుటుంబ పరిస్థితి తెలుసుకుని స్పందించిన గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు ఆదివారం 12 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు. కాలనీలో అందరితో ఎంతో మంచిగా ఉండే రామలక్ష్మమ్మ చనిపోవడం ఎంతో విచారకరమని తమతో పాటు ఉంటూ కాలనీలో నిరుపేదగా ఉన్న రామ లక్ష్మమ్మ కుటుంబానికి అందరూ కలిసి ఆర్థికంగా చేయూత అందించారు. ఆర్థిక సహాయాన్ని అందించి మిగిలిన వారికి ఆదర్శంగా నిలిచిన కాలనీవాసులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జేఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు,లెక్చరర్ మద్దిమడుగు సైదులు,నందిపాటి మధు,రణపంగ సైదులు,రామ్ శ్రీను,నాగేంద్ర బాబు,వల్లెపంగువెంకన్న,రామ్‌మధు,గుర్వయ్య,గురు స్వామి,వెంకన్న,రాజు, సతీష్,చిన్న సైదులు,మద్దిమడుగు అరవింద్,అలుగు రాజు,మనోజ్,నాగరాజు,ఆదూరి వెంకన్న,నందిపాటి నరహరి,లంజపల్లి నవీన్,సు ందరయ్య ,ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ లో ఉన్న, ఎరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి

:మాడుగులపల్లి డిసెంబర్ 22 (ప్రభాతవార్త

:ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో,అం దుబా టులో ఉన్న ఎరువులు, విత్తనా లను, రైతులు వినియో గించు కోగలం ని, వేములపల్లి, (పిఏసిఎస్) చైర్మన్ జడ రాములు యాదవ్ కోరా రు,రైత ులు



తమ,తమ ఆధార్‌కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జిరాక్స్ లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోగలరని, ఎరువుల వివరాలు,, 1)యూరియా రేటు 266/2)డిఏపి 1350/3)స్పిక్ 20:20:20 013,1160/4)ఐ పి ఎల్ 20:20:013, 1090/5)14:35:14 , 1700/6)పోటాష్ (ఎమ్ ఒ పి ) 1550/7) జిప్స మ్ 400/ గాను, విత్తనాలు 1)ఎమ్ టీ యు 1010(25 కిలోలు ) 995/2)కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు )995/ రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

## ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి ,డిసెంబర్ 22 (ప్రభాతవార్త

మోట కొండూరు మండల కేంద్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ సన్మాన సభలో ప్రోటోకాల్ పాటించని నాయకులపై చర్యలు తీసుకోవాలని తుర్కపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్ల రమేష్ అన్నారు .ఆదివారం ఆయన తుర్కపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ సన్మాన సభలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమాచారం ఇవ్వకుండా సన్మాన సభకు ఆ హ్వానించకుండా అగౌరవ పరిచిన వారిపై కోవాలని డిమాండ్ చేశారు. అట్టి వారిపై తగిన చర్యలు



తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు అం డెం సంజీవరెడ్డి ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుడు మంగ కిరణ్ ను కోరుతున్నట్లు తెలిపారు

## జ్యోతిర్లింగల దర్శనము కై ఆరు నెలల క్రితం సైకిల్ పై యాత్ర చేపట్టిన.. హిందూ యువ కిశోరలు

రాజాపేట డిసెంబర్ 22 (ప్రభాతవార్త




హిందూ సాంబ్రాజ్జా నిర్మాత అయిన.. ఛత్రపతికి శివాజీ ఆకాంక్షించిన హిందూ రాష్ట్ర సాధనకై.. ఇద్దరు యువ కిశోరలు.. అఖండ భారత దేశం వ్యాప్తంగా... ఉన్న జోతిర్లింగలను... సైకిల్ యాత్ర పై సుమారు 10,000 కిలోమీటర్లు అరు నెలల క్రితం మహా రాష్ట్ర బాదర్ నుండి బయలుదేరి జోత్రింగలను దర్శిస్తూ ఎంతో సహసోప్రేతను యాత్ర ను చేపట్టగా రాజపేట లో వారికి ఘన స్వాగతం పలికారు. ఇట్టి యాత్ర ప్రేరణ ద్వారా హిందూ యువతి, యూవకులు హిందూ రాష్ట్ర నిర్మాణార్థం... చేయాలని....సిద్దయ్య స్వామి ,కథం రాజేశ్వర్.. ఆకాంక్షించారు...వీరికి రాజపేట హిందూ కిశోరలు స్వాగతం పలికారు...అదేవిధంగా ..జై శ్రీరాం ఫౌండేషన్ .. ఆధ్వర్యంలో 2000 మరియు కోయ మధు 500 యాత్ర ఖర్చులకు సహాయం చేసారు

## గోదా అమ్మవారికి గాజులతో అష్టోత్తర శతనామావళి

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్22, (ప్రభాతవార్త:

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ని శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీన ృసి ంహ వేణుగోపాలస్వామి దేవాల యంలో ఆదివారం గోదాదేవి అమ్మ వా రికి 108 నామాలతో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ తో ఆరంభించి, గోదాదేవి అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరించి అభిషేకం, అష్టోత్తర శతనామావళి తో విశేష పూజలు జరిపారు. స్వామి అమ్మవార్లకు, ఆల్వార్లకు ఆరాధన, మం గళాశాసనము తదితర నిత్య పూజలను నిర్వహించారు. ఆండాళ్‌అమ్మవారికి ఎడవ పాశురం విన్నవించారు. అనంతరం గోష్టి నిర్వహించి దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ ఘనంగా జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో డ్రైనేజీ లేక బజారులపై వాటర్ వెళుతూ ఉండడంతో రాత్రి సమయంలో బాటసారిలు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. డ్రైనేజీ లేక వాటరు ఇష్టమొచ్చినట్టు వెళ్లి దోమలు విపరీతంగా ఉండడంవల్ల డెంగు మలేరియా విష జరాల బారిన పడి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలగిరి మున్సిపాలిటీ ఏర్పడి అభివృద్ధి చెందుతుందని ఆశపడ్డ ప్రజలకు నిరాశ మిగిలిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపాలిటీ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయినప్పటికీ అభివృద్ధి శూన్యమని కాలనీవాసులు ఆవేదనతో ఉన్నారు మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఐదో వార్డులో



డ్రైనేజీలు కట్టి కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ వార్డు కౌన్సిలర్ గతంలో మున్సిపల్ చైర్మన్ గా విధులు నిర్వహించి అవిశ్వాసంలో నూతన చైర్మన్ రావడంతో ఐదో వార్డు కౌన్సిలర్ రాజీనామా చేయడంతో ఈ వార్డుకు కౌన్సిలర్ లేక వార్డును పట్టించుకునే వారే లేరని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ వార్డులు పట్టించుకోని వార్డు డెవలప్ కొరకు చర్యలు తీసుకోవాలని వాడుకోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

*. తుంగతుర్తి డిసెంబర్ 22. ప్రభాతవార్త*



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దోనకొండ రమేష్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామానికి చెందిన గోగుల ఉప్పలమ్మ. బిక్కి శివశరణ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. దీంతో గోగుల ఉప్పమ్మకు 60 వేల రూపాయలు శివ చరణ్ కు 40 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో రెండుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. ప్రస్తుత శాసనసభ్యుడు మందుల సామేలు ఈ ప్రాంత బిడ్డగా ఉంటూ నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రితోపాటు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వివరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత మందుల సామెల్ కు దక్కిందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉమ్మడి జిల్లా అభివృద్ధి విషయంలో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేకమందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దోనకొండ సంధ్య. నగరికంటి విజయ్. కాంగ్రెస్ నాయకులు చెర్వీరాల రాములు. వగల గాని దశరథ. ఓర్సు వెంకన్న. లింగయ్య అయోధ్య దాచేపల్లి సతీష్ నగర కంటి అయోధ్య కుంచం లింగయ్య గోగుల పెద్దులు వర్ధిల్లి సత్యనారాయణ వగలగాని భిక్షం కాసర్ల భిక్షం కాసర్ల వెంకన్న మంగళపల్లి వీరస్వామితదితరులు పాల్గొన్నారు ـ

# ఆర్ఎస్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగింది

*.. తుంగతుర్తి డిసెంబర్ 22 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఎలా ఉంది. ఇప్పుడు ఎలా ఉంది అని అన్నారు మాట్లాడుతూ సమైక్య పాలనలో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచిన గ నియోజక వర్గాన్ని వెనుక బాటుకు గురి చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కిషోర్ కుమార్ కేసీఆర్ నాయకత్వం లో మంత్రిగా జగదీష్ రెడ్డి పూర్తి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు అంతకుముందు నియోజకవర్గం కరువు కాటాకాలతో. రాజకీయ అలజడులతో అభివృద్ధికి దూరంగా ఉందని అన్నారు . ఎస్సారెస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం జలాలను అందించి. 24గంటలు కరెంట్ ఇచ్చి రైతులకు రైతు బంధు అందించిన ఘనత తమ పార్టీకి దక్కిందన్నారు .



నియోజకవర్గకేంద్రం లో 100పడకల ఆసుపత్రి.. అదనపు తరగతి గదులు మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీరు అందించారని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేశారని అన్నారు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి చేరాయని అన్నారు . అబద్దాల ఆరు గ్యారంటీలా పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

*ప్రభాతవార్త, సూర్యాపేట*

పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు ఉమ్మడి నల్గొండ జిల్లా సీఎం కప్ వాలీబాల్ టీం సెలక్షన్ కొరకు యాదాద్రి నల్గొండ సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన టోర్నమెంట్ కం సెలక్షన్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు పాల్గొన్నారు. జరిగిన పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా వాలీబాల్ టీం సెలక్షన్ చేసి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఖమ్మం లో రాష్ట్ర స్థాయి ఈనెల 27 నుండి 30వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి వాలీబాల్ టీం ను సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోతుందని గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడా కారులుగా రూపొందించడం కోసం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహి స్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీం ధృడత్వానికి క్రమశిక్షణకు తోడ్పడ తాయన్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని బాగా ఆడి ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తేవాలని అదనపు కలెక్టర్ క్రీడాకారులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ రామచంద్రరావు, హెచ్డిఎఫ్ సెక్రటరీ ఆజాం బాబా, అధ్యక్షుడు మల్లేష్, సెక్రెటరీ శ్రీనివాస్, విశ్వజ్ఞ చారి,టీజీపీ ఈ టి ఏ అధ్యక్షులు రామ్మోహన చారి, సెక్రటరీ సీతారాం రెడ్డి ,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, ఏడుకొండలు, మైసయ్య, రవి, కార్యాలయ సిబ్బంది రవితేజ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

*నాగారం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దద్దమైన సంఘటన ఆదివారం ఉదయం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపారుల ప్రకారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన మాదగాని సోమయ్య ఉదయం దాదాపు 8 గంటల సమయంలో తన సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టుకుని ఇంటి బయట కూర్చోగా చార్జర్ పేలి షార్ట్ సర్క్యూట్ జరిగి ఒకసారిగా మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని ఆస్తి పత్రాలు గుర్తింపు కార్డులు బట్టలు ఫ్యాన్ గిన్నెలు టేబుల్ దగ్ధమైనట్లు తెలిపారు. పోలీసులు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.




## సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తా.

*తిరుమలగిరి డిసెంబర్ 22 ప్రభాతవార్త*



తాటిపాముల గ్రామానికి చెందిన భూపతి జయమ్మకు సీఎం సహాయ నిధి నుండి చెక్కు 60000 రూపాయల ఆర్థిక సాయం మంజూరు చేయించి తాటిపాముల గ్రామానికి చెందిన. తాటిపాముల గౌడ సొసైటీ అధ్యక్షుడు కోలా యాదగిరి కోలా రమేష్ గౌడ్ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ బీసు బయన్న పెద్ది రామకృష్ణ కోల శ్రీను మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నుండి వచ్చిన చెక్కును ఆదివారం నాడు వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిగారికి మరియు స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగాగడ్డంవెంకటస్వామి వర్ధంతి వేడుకలు

*ప్రభాతవార్త, సూర్యాపేట*



జిల్లా లో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) పి రాంబాబు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో కలెక్టరేట్ సుదర్శన్ రెడ్డి , టియన్ జిఓ కార్యదర్శి దున్న శ్యామ్, హాస్టల్ వార్డెన్లు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

*నాగారం డిసెంబర్ 22 ప్రభాతవార్త*

ఈనెల 23 24 తేదీలలో నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో క్రిస్మస్ పండగని పురస్కరించుకొని కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కరుణ యువజన సంఘం అధ్యక్షులు వేల్పుల వెంకన్న అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల నిర్వహణ ద్వారా యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు అని అన్నారు. ఈ సమావేశం లో బంధేలా శేఖర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*తుర్కపల్లి ,డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి గృహంలో డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుదర్శన హోమం ,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు ,నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో తెలంగాణ వాగ్గేయకారుడు, ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు



పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్,తిప్పారం బహ్మాచారి,పుట్టఆంజనేయులు, క ట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరమేష్, కురెళ్ల సందీప్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడపక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, తునికీ సాయి కిరణ్,కార్తిక్, యాదగిరిగుట్ట గురుస్వాములు నాగరాజు, నవీన్, భాస్కర్ ,జేపీ రెడ్డి, రాంరెడ్డి ,ఉదయ్, వెంకటేష్, శ్రీనాథ్, ధారా నవీన్, భజన బృందం జగదీష్ ,సందీప్, సిద్దు పాల్గొన్నారు

## సాయి గూడెం బూత్ కమిటీ అధ్యక్షునిగా బైరి మహేందర్ గౌడ్ ఎన్నిక

*ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో 194వ బూత్ కమిటీ అధ్యక్షునిగా బైరి మహేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ తెలిపారు అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నూతన బూతు అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ బాధ్యతనిచ్చిన మండల పార్టీ అధ్యక్షునికి పార్టీ సభ్యులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే. శ్రీనివాస్, జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి. కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండే.గణేష్ ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద. గంగేశ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్. నరేందర్, శ్రీనివాసపురం గ్రామ బూత్ అధ్యక్షులు గాదె.వాసు, చౌడబోయిన.భాను మాజీ వార్డ్ మెంబర్ బైరి.నర్సయ్య గౌడ్,సీనియర్ నాయకులు కొండ రాజిరెడ్డి, బీజేవైఎం నాయకులు ప్యారపు.శివ కుమార్, చింతకింది. శ్రీధర్,బిమగాని.సంపత్ బైరి.లవన్ కుమార్, గొల్లపల్లి భాను, అలేటి.తరుణ్,సురేష్ తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 2004 సంవత్సరం కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కొండాపూర్ గ్రామానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి శివరాత్రి రామచంద్రం అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాబోవు కాలంలో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహకారాలను అందజేస్తామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కనుక నాగరాజు, కొక్కొండ రాజ్ కుమార్, గోనె వెంకటేష్, చాడ మురళి, కనకయ్య, నరసింహులు, మెరుగు శ్రీకాంత్, దాసరి పెంటయ్య, జహంగీర్, శీను, గణేష్, కవిత, నమిత, వెంకటమ్మ ,ప్రసన్నారెడ్డి, అశ్విని ,గీత, శోభారాణి పాల్గొన్నారు



## క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది

*ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందుతాయని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అంగడి ఆంజనేయులు అన్నారు ఆదివారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్టును అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పును గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, పర్శి నరేష్, చిన్నం వెంకటేష్, బంద్రు చందు, గజరాజు ప్రకాష్ రాజేష్, కుళ్ళ ప్రవీణ్, మహేష్,శ్రీకాంత్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన గుండ్ల గూడెం యువకులు

*ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ఫుట్బాల్ కప్ మ్యాచ్లో భాగంగా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామం నుండి పాల్గొన్న గ్రామ యువకులు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ఇందులో భాగంగా ఆరుగురు ఆటగాళ్లు స్టేట్ లెవెల్ లో ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన యువకుల్లో టి రాజేష్, కే రాజు, కే వెంకటేష్, బి దినేష్, టి వీరేందర్, ఎం పవన్ లు ఉన్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూసరి మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ప్రముఖ కవి అందెశ్రీ

*తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్వగృహంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో ప్రముఖ కవి అందెశ్రీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీను, కోట కరుణాకర్, మాడిశెట్టి సురేందర్, గుండెబోయిన కృష్ణమూర్తి ,కళాశికం అమరేందర్, నిఖిల్ గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు






## జాతీయ అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది:

*రాజాపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త*




తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్, లీడర్షిప్ జాతీయ అవార్డు2024 ను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో టీజేఎస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పీడిత తాడిత వర్గాల ఉన్నతి కోసం విశేష సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ఈ అవార్డు తనకు సమాజంలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, జీసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుల ఎన్నిక

*తుర్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 66వ బూత్ అధ్యక్షునిగా ఆకుల భాస్కర్, 67వ బూతు అధ్యక్షునిగా గుండెబోయిన మల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయాలని, రాబోవు రోజులు భారతీయ జనతా పార్టీవేనని నరేంద్ర మోడీ చేపట్టే సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, సీనియర్ నాయకుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, కందుకూరి చలమయ్య, డొంకని రాజు గౌడ్, బొరెడ్డి పురుషోత్తం రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల భాస్కర్ మండల కార్యదర్శి ఎదగల భాను, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు, వంశీ, దుర్గాప్రసాద్ ,భాను, పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పూజ

*ఆలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు, అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలేరు పట్టణంలోని పెద్దవాగులో అయ్యప్ప స్వామికి గంగ స్థానం నిర్వహించి పుష్పాలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక రథంలో స్వామివారిని ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొని వచ్చారు అనంతరం గురుస్వాములు పాలెం మనోహర్ శర్మ సారాబు లక్ష్మణ్ మరిగాడి వెంకటేష్ ఆధ్వర్యంలో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు అయ్యప్ప నామస్మరణతో ఆలేరు ప్రాంతమంతా మారుమోగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పడిగల రాజేశ్వర్, మల్లెల, శ్రీకాంత్, శ్రీధర్, మండల రామూర్తి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పి ఏ సీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుండే సంపత్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, దొంతుల ఎల్లేష్, రచ్చ రామ నరసయ్య, పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణములు

మేళ్లచెరువు డిసెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము లు, 7వ పాశురపఠనము, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు





అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్ర సాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సి ంహాచారు ్యలు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దోపిడి, పీడనపై రాజీలేని పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

దేశం లో దోపిడీ, పీడన పై రాజీలేని పోరాటాలు చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో సిపిఐ శత వసంతాల ఉత్సవాల సన్నాహక సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లా తూ దేశంలో సామ్య వాద విలువల భావజాలంతో ఏర్పాటైన రాజకీయ పార్టీ సిపిఐ నే అన్నారు. 1925 డిసెంబర్ 26వ తారీఖున ఆవిర్భవించిన నాటి నుండి పేద, నిమ్న, కార్మిక కర్షక వర్గాల సమస్యలపై ఉద్యమ రూపాలతో వారి వెన్నంటి ఉండి పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. అందుకే కమ్యూనిజం అజేయం దానికి మరణం లేదన్నారు. ఈ నెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాన సిపిఐ జెండాను ఎగురవేసి ఉత్సవాలు చేయాలని, అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఐ నాయకులు ర్యాలీ నిర్వహించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 30న సిపిఐ



పార్టీ ఆవిర్భవించి 100 వసంతాల పూర్తయిన సందర్భంగా నల్లగొండ లోని ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర సిపిఐ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త.


నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఏడవ రోజు ఆదివారం ధనుర్మాస ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక వేదమంత్రాలతో అష్టోత్తరం, పుష్పాలంకరణ చేసి పూలు పండ్లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో సేవా కాలం తిరుప్పావై పఠణం చేశారు,భక్తులగోత్రనామాలతో పూజలు చేశారు, మహిళలు భక్తి పాటలతో మంగళ హారతుల గీతాలు వీనుల విందుగా ఆలపించారు ఈ పూజా



కార్యక్రమంలో రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, జగని సురేష్, పులిజాల వెంకటరమణరావు, మురారిశెట్టి రమేష్, వెంకట్ రెడ్డి, రాగిరెడ్డి రేవతి, జిగిని లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ కు ముస్తాబైన చర్చిలు

నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త




నేరేడుచర్ల మండలం పట్టణంలో క్రిస్మస్ పండుగ కు చర్చిలను ముస్తాబు చేశారు, మండలంలోని దిర్శించర్లలోని ఉప్పల దేవి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి తో పాటు మండలంలోని సోమారం, మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిలను రంగులు వేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు, చర్చిలపైన స్టార్ బొమ్మలు సిలువ గుర్తులు ఏర్పాటు చేశారు, రాత్రి సమయంలో ఆయా చర్చిలు విద్యుత్ దీపాల వెలుగులతో నిండిపోయాయి, క్రిస్మస్ రోజు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడానికి ఆయా చర్చి కమిటీలు ఏర్పాట్లు చేశారు, చర్చలతో పాటు గృహస్తులు స్టార్ బొమ్మలను విద్యుత్ దీపాలతో గృహాలను అలంకరిస్తున్నారు, క్రిస్మస్ పండుగకు నూతన దుస్తులు, స్టార్ బొమ్మల కొనుగోలు చేయడంలో నిమగ్నమైనారు, క్రిస్మస్ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు,

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు



# హుజూర్ నగర్ వార్త

# అమిత్ షా వ్యాఖ్యలకు మేళ్లచెరువులో నిరసనలు

మేళ్లచెరువు డిసెంబర్ 22 ప్రభాతవార్త




మండల కేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం సిపిఎం, సిఐటియు మండల శాఖల ఆధ్వర్యంలో కే ంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవ మానించే విధంగా, అగౌరవపరిచే విధంగా, అనుచితంగా మాట్లాడినందుకు ప్రధాన రహదారిపై నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మం డల సిపిఎం శాఖ కార్యదర్శి, జిల్లా కమిటి సభ్యులు వట్టెపు సైదులు, భావన ఆదినారాయణ, కాళంగి వెంకటేశ్వర్లు, గుండు సైదులు, నర్సి ంహారావు, లక్ష్మీనారాయ ణ, జబ్బార్, మల్లయ్యతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబానికి 13వేల ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :



గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన గరిడేపల్లి ఎంపీపీ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన దివంగత ఇందిరాల నాగరాజు కుటుంబానికి కోదాడ డివిజన్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున రూ 13 వేలు ఆర్థిక సాయం ఆదివారం కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో నాగరాజు పిల్లల చదువులకు, అవసరాలకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న,ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కామల్ల దుర్గారావు, హుజూర్నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఉప్పల బోసు బాబు, మొలుగూరి నాగరాజు,ఇందిరాల రాము సీతారాములు, సుధాకర్, సైదులు, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటస్వామి వర్ధంతి



నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త.

. దివంగత మాజీ ఎంపీ జీ వెంకట స్వామి వర్ధంతిని ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం డా॥ముఖ్వా సుమన్ కల్యాణ్-దివ్య దంపతులు, గుత్తికొండ సుధీర్ గురుస్వామి శబరి యాత్ర బృందం, గోశిక వినయ్ ఉప్పు ఆంజనేయులు, తిరందాసు జగన్నాథం తదితరులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్,



గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా ఆధ్వర్యంలో జోనల్ క్లబ్ చైర్మన్ నాంపల్లి రమేష్‌గుప్తా-సంగీత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కస్తూరిబా స్కూల్ మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ భవన్‌లో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. వంద ఆదివారాలు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించిన డా॥సంధ్యారాణి శ్రీనివాస్‌చారిలను ట్రస్టు చైర్మన్ దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, కార్యదర్శి మొగుదాల రమేష్‌గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు



కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్నాథం, ఎండి.అతహర్‌పాషా, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, వేముల నరసింహా, సిలివేరు మంగయ్య, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, దాచెపల్లి శ్రీనివాస్, సురోజు సత్యనారాయణచారి, నరసింహా, జానీ తదితరులున్నారు.

## .శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

### అశేష భక్తుల నడుమ వైభవంగా లక్ష కుంకుమార్చన

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రాచీన విశిష్టత కలిగిన శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తుల నడుమ జరిగింది. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో భక్తుల గోత్ర నామాలు, శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు జరిపి మహిళా మణులు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. దోసపాటి నరసింహమూర్తి, శోభారాణి దంపతుల ద్వారా వచ్చిన లక్ష కుంకుమను పుర వీధుల్లో ఊరేగింపుగా మేళ తాళాలతో దేవాలయానికి తీసుకొచ్చారుఅనంతరం గోదాదేవి మూలమూర్తులకు పంచామృ తాలతో, పంచసూ క్తులతో అభిషేకం జరిపి పట్టు వస్త్రాలు పూలు, తులసి మా లలతో ప్రత్యేక అలంకరణ చేసారు. 10 మంది రుత్వికులు వేద పఠనం చేయగా, పదిమంది అర్చక స్వాములు అమ్మవారికి లక్ష కుంకుమను అలంకరింపజేశారు. అలాగే క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి వారికి తమలపాకులతో సహస్రనామ పూజ చేశారు. తర్వాత రుత్వికులను,అర్చకులను భాగవత భక్త మండలి మహిళా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, మహిళలు వంకాయల పద్మ, గర్రె భారతమ్మ, వెన్న పద్మ మొదలగు వారు పాల్గొన్నారు...



## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (గిళీ గిగినీ) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను గిళీగిగినీ హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో ఈ రోజు సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు., ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో సమీక్షతోపాటు చర్చ నిర్వహించడం జరుగు తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుం ని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి తోపాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు కె.జంగయ్య, చావ రవి లు హాజరవుతారని . ఈ మహ ాసభల్లో 1.భారత ఆర్థిక వ్యవస్థ లో ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగిస్తారని 2.విద్యలో రాజ్యాంగ విలువలు".. అనే అంశంపై ఆం ధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ .3."జాతీయ విద్యా విధానం ప్రభుత్వ విద్య పై ప్రభావం".. అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రివిగే జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్క ృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల, చిక్కుళ్ళ గోవిందు, ఏ రాజశేఖర్ రెడ్డి, జె.కిరణ్ బాబు, వి. రామకృష్ణ, ఎం. రాజశేఖర్ రెడ్డి, ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఐ.జ్యోతి, ఆర్. రామకృష్ణ, జి. స్రవంతి, గోవింద శ్రీను, ఎం. చంద్రశేఖర్, చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పి.వీరాస్వామి చిరంజీవి,డి.శ్రీనివాస రెడ్డి, కె.చంద్రశేఖర్,ఎ.వీరస్వామి,ఆర్.నర్సయ్య, ఎ.నాగమణి, పచ్చిపాల సైదులు, ఎ.నాగేశ్వర రావు పాల్గొన్నారు.



## లయన్ క్లబ్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవం

నేరేడుచర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం నేరేడుచర్లలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు, స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ టి హాస్టల్ లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి కోశాధికారి షేక్ యూసుఫ్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి లక్ష్మారెడ్డి హాస్టల్ సిబ్బందితదితరులుపాల్గొన్నారు



## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

చౌటుప్పల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలోనే అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటి వరకు అటు వైపుగా అడుగులు వేయకపోవడం బాదాకరమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావన్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న మేడ్చల్‌లో నిర్వహించతలపెట్టిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో మాదిగలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంయుఎఫ్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ నాయకులు చీమకంట్ల శ్రీనివాస్, ఎర్ర గౌతమ్, బొడ్డు గణేష్, ఎర్ర శంకర్, బర్రె సుధాకర్, పిల్లి సాగర్ తదితరులున్నారు.

## డిఎంఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 22 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలోని గంగపుత్ర కాలనీ, అంబేద్కర్ కాలనీల్లో డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్లను ఆదివారం మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, మండల నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, ఉప్పరబోయిన యాదయ్య , బొమ్మరపోయిన రవికుమార్, రాచకొండ రమేష్‌బాబు, అందె యాదయ్య, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, ఇటికల రామకృష్ణ, రాసమల్ల గాలయ్య, గంగనబోయిన వెంకయ్య, రాసమల్ల వెంటకయ్య, సింగం కృష్ణ, అబ్బనబోని వంశీ యాదవ్ తదితరులున్నారు.

## ఎంపీ ఈటెలను కలిసిన ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం భూ నిర్వాసిత రైతులు

చౌటుప్పల్, డిసెంబర్, 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణం మీదుగా నిర్మించతలపెట్టిన ట్రిపుల్ భూ నిర్వాసిత రైతులు ఆదివారం బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి విన్నవించారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలో మీటర్ల దూరంలో భూ సేకరణ చేపడ ుతున్న ప్రభుత్వం ఉత్తర భాగంలో కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేయడంతో చౌటుప్పల్, వలిగొండ, భువనగిరి, గజ్వేల్ తదితర ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దక్షిణ భాగంలో చేపట్టిన విధంగానే ఉత్తర భాగంలో సైతం 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడంతో చౌటుప్పల్ తదితర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు మారుపాక లింగంగౌడ్, దబే ్టటి రాములుగౌడ్, జాల వెంకటేశం యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, జాల జంగయ్యయాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్, జోసెఫ్, కార్తీక్, కనకరాజు తదితరులున్నారు.

# వైభవంగా త్రిపడి సహిత అయ్యప్ప మహా పడిపూజ

## అయ్యప్ప పాటలు భజనలతో దద్దరిల్లిన పిన్ని వారి వీధి

## మహా పడిపూజకు 3వేలకు పైగా విచ్చేసిన భక్తులు

## కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

వరంగల్ నగరం లోని అయ్యప్ప సుమాంజలి శ్రీ అయ్యప్ప శబరిమలై సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ దంపతుల చేతుల మీదుగా పిన్న వారి వీధిలో ఫల పుష్ప అలంకరణలో 39వ సారి మహా పడిపూజ త్రిపడి సహిత అన్న ప్రసాద వితరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప నామస్మరణం, పాటలు భజనలతో పిన్న వారి వీధి మారుమోగింది. . ఈ సందర్భంగా గురుస్వాములతో కలిసి గందె నవీన్ కుమార్ అయ్యప్ప స్వామి పేటతుళ్ళి ఆడుతూ స్వామి వారిని పడి మండపానికి తీసుకొచ్చి అత్యంత



నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి పూజలో పాల్గొనగా వారిని గందె నవీన్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ మహా పడి పూజాలో సుమారు 3వేల మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు వివిధ రకాల పిండివంటలతో బీక్ష, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు సహకరించిన మెడికల్



కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, మార్వాడి సమాజ్, బులియన్ మర్చంట్, పలు వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులకు సభ్యులకు గందె నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, వర్తక వ్యాపారస్తుల తోపాటు పెద్ద ఎత్తున భక్తులు నగర ప్రజలు పాల్గొన్నారు

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

బాలాజీ టెక్నో స్కూల్లో రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని,గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగంలోను ముందుంజ వేయలేదని,దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు.లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ప్రముఖ భారతీయ గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకైనా గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నదని,గణితం కృత్రిమ మేధ(ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా,మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత,క్రిప్టోగ్రఫీ,వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానమని,గణితములో సమస్యలను అధికమించి



పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రజ్ఞులు తేవటం జరుగుతుందని,అందుకే గణితం లేకుండా బ్రతుకు గమనమే లేదన్నారు.అందుకే విద్యార్థులైన వీరు గణితంలో అపారమైన పాండిత్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన అనేక చార్టులు, పజిల్స్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, రామ్మూర్తి, రాజేందర్, రాజు, ఉపేందర్, ఆశ సరిత, అరవిందాచారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో...

నర్సంపేటలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో నేషనల్ మేథమెటిక్స్ డే సందర్భంగా శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నారు.ఇందులో ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత్ సాగర్, ఉపాధ్యాయులు రఘు, సతీష్ రెడ్డి, శైలజ సుమిత్ర, జ్యోతి, శ్రీలత, విజయ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లలకు క్విజ్ పోటీలు,ఉపన్యాస పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతి సంగీత్ సాగర్ అందజేశారు.

నెక్కొండలో...

మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌నందు గణిత శాస్త్ర దినోత్సవంను పురస్కరించుకొని భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 137 జయంతిని ఘనంగా నిర్వహించారు.ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి రామానుజన్ చిత్రపటానికి టీచర్స్ మరియు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరం కోమలతమ్మాల్ కుప్పుస్వామి దంపతులకు జన్మించారు.26 ఏప్రిల్ 1920 సంవత్సరంలో మరణించాడన్నారు.శ్రీనివాస్ రామానుజన్ అతిచిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి,దాదాపుగా 3900 గణిత సమీకరణాలను కనుగొన్నాడన్నారు.రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జి కర్ణాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి, టీచర్స్ శ్రీధర్ రాజ్, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో దివ్య పడిపూజ

## -ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన దొంతి

*నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం యందు ఆదివారం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో దివ్య పడిపూజ పుష్పాభిషేకంలో ఆలయ చైర్మన్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా దివ్య పడిపూజ నిర్వహణలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి పరివార బృందం నూతన వస్త్రాలు స్వీకరించగా గర్భగుడి యందు మూలవిరాట్టు స్వామివారికి పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని దాత శిరస్సుపై ధరించి పదునేటాంబడిపై ఆసిన్నం చేయగా అన్న ప్రసాదం దోమకుంట్ల సుమతి సదానందం కూతురు అల్లుడు సౌర యాగం పూజా దాతగా ఉండగా భద్రకాళి వరంగల్ ఆలయం అర్చకులు రామకృష్ణ చార్యులు బృందం యాగాల పూజలు నిర్వహించగా పడిపూజ దాత పూజా విధానంలో అర్చకులు దేవేష్ మిశ్రా బృందం పాల్గొనగా దివ్య జ్యోతులు వెలిగిస్తూ ఆలయ కమిటీ స్థల దాతలు విశిష్ట దాతలు మహారాజ పోషకులు రాజ పోషకులు అన్నదాతలు పాల్గొనగా



స్థానిక ఎమ్మెల్యే ఆలయ కమిటీ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి దివ్య పడిపూజ మహోత్సవం పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించగా దాత శిరస్సుపై స్వామివారి నైవేద్యం శరణు ఘోషతో స్వామివారికి సమర్పించగా మాలధార స్వాములకు భక్తులకి నైవేద్యం మహాఅన్నదాన వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో అవియుక్త్ రెడ్డి, పెండెం రామానంద్, వేముల సాంబయ్య గౌడ్, చింతల సాంబరెడ్డి, నరేందర్, చెన్నూరు కిరణ్, బానోతు లక్ష్మణ్ నాయక్, ఓర్సు తిరుపతి. కాట ప్రభాకర్, బత్తిని రాజేందర్, ములకల సాంబయ్య, పంబి వంశీకృష్ణ, పేరం రాములు, రూపిక శ్రవణ్ కుమార్, నరేష్, నరసింగరావు, సుమన్, పర్వతమ్మ, రజినిభారతి, రోహిత్, పద్మ, ఆదివారం అన్నదాతలుగా దుబ్బ శ్రీదేవి రమేష్ దంపతుల కూతురు అల్లుడు కల్లూరు నాగజ్యోతి వంశీకృష్ణ జన్మదినం, సింగిరికొండ వీరయ్య అనసూయ జ్ఞాపకార్థం వారి కుమారులు మండ సుమలత రాజు సాయి శంకర్ వైష్ణవి, మల్యాల సోమయ్య జ్ఞాపకార్థం ధనలక్ష్మి వారి కుమారులు తాటికొండ లావణ్య కిరణ్ కుమార్, గంధం సుమన్ రోజా, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్, చెక్రం సాంబమూర్తి కమల, మణికంఠ కాన్సర్న్ వరంగల్ దంపతులు మాధవి వేణుమాధవ్, కంది రజిత అనిల్



రెడ్డి,కొండి మల్లేశ్వరి రాము, స్వాతి చందన్, భూపాతి ఉమాదేవి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

*ఖానాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని బుధరావుపేట తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వార్డెన్ కే.లావణ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మన ప్రేమ క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్యావరణవేత్త మరియు వినియోగదారుల ఉద్యమ నాయకుడు ఠాకూర్ రతన్ సింగ్ మాట్లాడుతూ మనకు కావలసిన వస్తువులు గాని సేవలు గాని అన్నీ మనమే సమకూర్చుకోలేము కాబట్టి పరస్పరం సమాజంలోని ఇతరుల నుండి నగదుతోగాని,ఆన్లైన్లో గాని డబ్బులు చెల్లించి వస్తువులను సేవలను పొందుతామన్నారు.ఈ విధంగా పొందిన మనకు వస్తువులలో కల్తీ గాని నకిలీ గాని మోసం గాని అసౌకర్యంగానే జరిగినప్పుడు మనకు ఆ వస్తు సేవలను అందించిన వారు బాధ్యత రహితంగా పట్టించుకోనప్పుడు మనకు శ్రీరామరక్షగా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం రక్షణనిస్తుందని భరోసానిస్తుందన్నారు.మనం వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఆ బిల్లు ద్వారా మనకు జరిగిన నష్టాన్ని మోసాన్ని కన్స్యూమర్ కోర్టు ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా 90 రోజులలో తిరిగి పొందవచ్చునన్నారు.ఈ విషయాన్ని అందరూ ఉపయోగించుకోవాలి కానీ ఈ విషయాలు ఎవరికీ తెలియక పోవడం వల్ల మోసాలు జరుగుతుతూనే ఉన్నాయన్నారు.కాబట్టి విద్యార్థులైన మీరు మూడు తరాలకు చైతన్యపర్చగలరు.మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు మీ స్నేహితులకు జరిగే మోసాలను అన్యాయాలను అరికట్టడానికి వినియోగదారుల హక్కులను తప్పనిసరిగా ఉపయోగించుకునేలా అందరికీ తెలుపాలని మరియు భవిష్యత్తులో మీరు కూడా పెరిగి పెద్దవారైనాక కూడా ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వినియోగదారుల జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, వరంగల్ జిల్లా ఖానాపుర్ మండల వినియోగదారుల అధ్యక్షుడు కే.లక్ష్మయ్య, నర్సంపేట వినియోగదారుల అధ్యక్షుడు బి.ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, ఓట్ ఆఫ్ థాంక్స్ తెలుపగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.తర్వాత పాఠశాల తరపున వినియోగదారుల విద్యార్థుల క్లబ్ 30 మందితో ఏర్పాటు చేశారు.



# సార్ కాళీ భవనాలు మాకు కేటాయించరు.....?

*ప్రభాతవార్త బొమ్మలరామారం :*

మండల కేంద్రం లో నిరూపయోగంగా వున్నా సర్కార్ భవనాలను ఇతర శాఖలకు లేదా ప్రజా ఆమోద్య దయాకమైన వాటికీ కేటాయించాలి మండల ప్రజలు కోరుకుంటున్నారు మండల నిరూపయోగంగా వున్నా భావనలు ముఖ్యంగా మండల కేంద్రలో వున్నా బీసీ హాస్టల్ నిరూపయోగంగా పడీ వుంది ఈ హాస్టల్ ను అప్పట్లో సాంఘిక స్త్రీ సంక్షేమ శాఖమంత్రి ప్రతిభ పాటిల్ భువనగిరి శాసనసభ్యులు ఎలిమినేటి మాధవరెడ్డి 10091985 శంకుస్థాపన చేయగా 27011988 లో అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఛైర్మెన్ బి నరసింహ రెడ్డి.భువనగిరి శాసన సభ్యులు ఎలిమినేటి మాధవరెడ్డి కలిసి ఈ హాస్టల్ ను ప్రారంభించారు పేద విద్యార్థులు చదువుకోవటానికి ఇబ్బంది పడకుండా హాస్టల్ వసతి కల్పిస్తే బాగా చదువుకుంటారు అనే ఉద్దేశం తో హాస్టల్ ను నిర్మించారు ఆలా మొదలు అయినా ఈ హాస్టల్ ఎంతో మంది కి ఉపాయోగపడింది 2008 సంవత్సరం వరకు ఈ హాస్టల్ నడిచింది హ తర్వాత నిధులు లేక విద్యార్థులు లేక హాస్టల్ నిరూపయోగంగా మారింది నేడు శిథిలావస్థకు గురిఅయినది అట్టి హాస్టల్ ను స్థలాని మండల కేంద్రం లోని గ్రామపంచాయితి కేటాయిస్తే గ్రామ పంచాయతీ దానిని ప్రభుత్వం సహాయం తో నూతన భవనాన్ని నిర్మించి దానిని నిత్య మార్కెట్ చేయటం వాళ్ళ నిత్యం మార్కెట్ జరిగి గ్రామ పంచాయితి కి ఆదాయం పెరుగుతుంది హాస్టల్ ముందు వరసలోవున్నా ప్రహరీ గోడ లో వున్నా స్థలం లో షట్టర్స్ వేయటం ద్వారా ఇంకా గ్రామపంచాయతీ కి నిత్యం ఆదాయం పెరుగుతుంది మండల కేంద్రం తో పాటు పక్కనే వున్నా గ్రామాలు హాజీపురం మైసిరెడ్డిపల్లి రంగాపురం మైలారం మేడిపల్లి నాగినేనిపల్లి బాసినగరం వంటి గ్రామంలో నిత్యం కూరగాయలు ఆకు కూరలు పండిస్తూ వుంటురు వారు నిత్యం ఉదయం 4 గంటలకు హైద్రాబాద్ కు నిత్యం వెళ్లి అక్కడ మార్కెట్ లో అమ్ముకొని వస్తు వుంటారు బీసీ హాస్టల్ ను నిత్య మార్కెట్ చేయటం ద్వారా కూరగాయల వ్యాపారం ఇక్కడే జరిగి రైతుకు మంచి లాభం వస్తుంది అని రైతులు అంటున్నారు అటు మండల ప్రజలకు తాజా కూరగాయలు దొరుకుతాయాన్ని అంటున్నారు 2008 లో రోడ్డు విస్తరణ లో భాగంగా డబుల్ రోడ్డు శాంక్షన్ అవ్వటం తో పాత రోడ్డు ను డబుల్ రోడ్డు వేయటం తో పాత బస్టాండ్ రోడ్డు క్రింద కు వెళ్ళిపోయిాంది మండల కేంద్రం లో సరియైన చౌరస్తాబస్టాండ్ లేకుండా పోయింది రోడ్డు పైన నిత్యం ఆటోలు లు మరియు ప్రయాణికులు కృచున్న బెంచిలు దర్శనం ఇస్తున్నాయి బస్ లు వచ్చి తిరిగే సమయం లో చిన్న ఆక్సిడెంట్ లు అవుతున్నాయి వున్నా చౌరస్తా అధ్వానంగా మరింది వున్నా బస్టాండ్ లో ప్రయాణికులు కృచునే వెసులుబాటే లేదు దానిని శైతం కూల్చి వేసి రోడ్డు కి సమానం చేసి కొత్త బిల్డింగ్ కట్టి షట్టర్స్ వేయటం వాళ్ళ ప్రస్తుతం వచ్చే ఆదాయం కంటే ఈ ఆదాయం డబల్ అవుతుంది అని గ్రామ ప్రజలు అంటున్నారు చౌరస్తా లో మంచి ఫౌంటైన్ ను ఏర్పాటు చేస్తే ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు బస్సు లు తిరగటనికి ఉపయోగంగా ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు ప్రస్తుతం చౌరస్తా లో కనీసం ఐ మాక్స్ లైట్ లేకపోవటం విడ్డురం బీసీ హాస్టల్ ను నిత్యమార్కెట్ చేస్తే వచ్చే పోయే ప్రయాణికలకు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారు అందులో మూత్రశాలలు ఏర్పాటు చేస్తే ఆహా ఇబ్బంది కుడా పోతుంది అని మండల ప్రజలు అంటున్నారు. మండల కేంద్రం లో ఇంటర్ కాలజీ కోసం 1998 సంవత్సరం నుండి పోరాటం చేయగా 2001 లో అప్పటి మంత్రి ఉమా మాధవ రెడ్డి మండల కేంద్రానికి జూనియర్ ఇంటర్ కళాశాలను మంజూరు చేసారు అప్పట్లో ఇంటర్ విద్యార్థుల కోసం నూతన బిల్డింగ్ లేక మండల కేంద్రంలో వున్నా జడ్ పి యాచ్ యస్ స్కూల్ లో ఈ ఇంటర్ కాలేజీ ని నడిచేలా తీర్మానం చేసారు నూతన బిల్డింగ్ కోసం పోరాట ఫలితం లో బంగంగా 29082009 లో ఆలేరు శాసనసభ్యులు బిక్షమయ్య గౌడ్ నూతన ఇంటర్ కాలజీ భవాని ప్రారంభించారు ఈ బిల్డింగ్ కొన్ని సంవత్సరాలు నడిచాక మళ్ళీ ఇంటర్ విద్యార్థుల కోసం కొత్త భావాన్ని మంజురు చేయటం తో పాత బిల్డింగ్ వదిలి కొత్త బిల్డింగ్ కి విద్యార్థుల షిఫ్ట్ అయ్యారు ఆలా వెళ్ళిపోవటం పాత ఇంటర్ బిల్డింగ్ నిరూపయోగంగా మారింది ఇప్పుడు వున్నా పాత ఇంటర్ బిల్డింగ్ ను ఈ ప్రభుత్వం లో డిగ్రీ కళాశాల మంజూరు చేసుకుంటే హా పాత భావనంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకోవచ్చు ఆలా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ఇంటర్ తో చదువు అపి పై చదువులు చదువుకోటానికి ఆర్థిక ఇబ్బందులు వున్నా విద్యార్థులకు చదువుకోలేక మధ్యలో మానేస్తున్నారు ఈ డిగ్రీ కళాశాల పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని విద్యార్థుల తల్లి తండ్రులు అంటున్నారు డిగ్రీ చదవటానికి నిత్యం అటు హైదరాబాద్ కు భువనగిరి కి 30కిలోమీటర్లు దూరం ప్రయాణం చేస్తున్నారు అని అలాంటి వారికీ ఎంత గానో ఉపయోగంగ ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు ఇప్పటి అయినా ఈ దిశా గా నాయకులు. యువకులు పార్టీలకు అతీతంగా పోరాటం చేసి స్థానిక ఎమ్మెల్యే తో చేర్చించి అయన షహకారం తో నిధులు మంజూరు అయేవిధముగా చర్యలు తీసుకోవలని మండల ప్రజలు కోరుకుంటున్నారు....





## పల్లెలో ఈ దేశానికి పట్టుకొమ్మలు

### -జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

"పల్లెలే ఈ దేశానికి పట్టుకొమ్మల అని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తితో కలిసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేట్ల ఆగమనం వల్ల ఈ దేశంలో ఇప్పటికే "సగం పల్లెటూళ్లు.. పల్లెదనం కోల్పోయి.. వట్టి ఊర్లుగా మిగిలాయని, ఇవ్వాల మీరు 10 రాష్ట్రాల్లో ఎరువులు, మందులు లేకుండా సేంద్రియ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతుల జంటలకు పుడమీ పుత్ర అవార్డులు అందడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం చాలా సంతోషం అన్ని అన్నారు.ఒకప్పుడు సాగు అంటే సంతోషం..ఇవ్వాల సంక్షోభం అన్ని హితవు వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రైతన్న బ్రతుకు బాగు చేయాలని 25 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అసెంబ్లీలో జరిగిన రైతు భరోసా చర్చలోనూ నేను భూమి ఉండాలే, రైతు ఉండాలే.. "రైతు అడక్కునేలా కాకుండా హక్కుగా భరోసా ఇవ్వాలని ప్రతిపాదించానన్నారు. సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వేయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. రైతుల విషయలో ఎక్కడ కూడా అసంతృప్తి కాకుండా చూస్తామన్నారు. ఈ ముప్పై యేండ్ల పారిశ్రామికీకరణ వల్ల మూసీ కాలుష్యమై నల్లగొండను చంపేస్తుంటే ఒక్కోరైతు పడుతున్న బాధ మాటల్లో చెప్పేది కాదని దానికి అనుగుణంగా ఫ్లోరైడ్ ను శాశ్వతంగ తరిమేసేందుకు లీలితీది, రసాయనాలతో నిండి క్యాన్సర్లకు కారణమవుతున్న మూసీని శుద్ధీకరణ చేసేందుకు పూనుకున్నామని అన్నారు. రైతులంతా ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపడుతామని అన్నారు. పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ కూడా త్వరలో పూర్తి అవుతుందన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నుంచి బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి జిల్లా సస్యశ్యామలం చేస్తామని మంత్రి అన్నారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్ ను సందర్శించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,జ, యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, యాదగిరిగుట్ట , భువనగిరి మున్సిపల్ చైర్మన్లు సుధ హెమెందర్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మేధస్సును మెరుగుపరచడానికి చెస్ దోహదపడుతుంది

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త*

పిల్లల మేధస్సుకు పదును పెట్టడంతో పాటు వారిని మానసికంగా బలవంతులను చేయడానికి చెస్ ఎంతో దోహదపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెంలో ఇండియన్ మెడికల "అసోసియేషన "(ఐఎంఎ) అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో డైమండ్ చెస్ అకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడా పోటీలను మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు [illegible] రమేష్, నిర్వాహకులు లయన్స్ క్లబ్ మిల్స్ అండ్ వీల్స్ ప్రోగాం చైర్మన్ డైమండ్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డితో కలిసిచెస్ క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మండలస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ క్రీడోత్సవాలను నిర్వహిస్తుందన్నారు.చెస్ క్రీడలు నిత్యం అడటం వల్ల చదరంగంలోని అటుపోట్లనే కాదు జీవితంలో వచ్చే ఒడిదుడుకులను అధిగమించేందుకు మానసికంగాసంసిద్దులు అవుతారన్నారు.చెస్ క్రీడా పోటీలను నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలుత తెలిపారు. ఉమ్మడి నల్లగొండజిల్లా నుండి సుమారు 80మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి గీత,అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి అంకిత గౌడ్, అరవింద్, లక్ష్మి, ప్రియ, డాక్టర్ నతీష్‌కువూర్, ఒంగంటి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364